నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 9-9-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :30 సంచిక: 31 పేజీలు:6 వెల: రూ.1/-

మరో రెండు రోజులు భారీ వర్షాలే.. ఈ జిల్లాల ప్రజలకు అలర్ట్

హైదరాబాద్, సెప్టెంబర్ 8: వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలహీనపడింది. దక్షిణ ఒడిశా పరిసర ప్రాంతాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. ఈ ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శని, ఆదివారాల్లో తెలంగాణలో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ప్రత్యేకించి దక్షిణ తెలంగాణను అప్రమత్తం చేసింది. అలాగే.. మూడు, నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, సిద్దిపేట, కామారెడ్డి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. కాగా, ఆలస్యంగా ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు క్రియాశీలకంగా ఉన్నాయి. సెప్టెంబర్ 9వ తేదీ నుంచి అవి తిరోగమించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక ఈ సారి ముందస్తుగానే ఈశాన్య రుతుపవనాల రాక మొదలు కావొచ్చని ఐఎండీ అంచనా వేస్తోంది.

21న హైదరాబాద్‌లో రెండో విడుత డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీ : కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 8:। ఈ నెల 21న హైదరాబాద్‌లో రెండో విడుత డబుల్ బెడ్రూం ఇండ్లను పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర మున్సిపల్, ఐటీ పరిశ్రమల మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీపై మంత్రి కేటీఆర్ శుక్రవారం సమీక్ష నిర్వహించారు. సమావేశంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహబూద్ అలీ, మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న హైదరాబాద్ రెండో దశలో దాదాపు 13,300 ఇండ్లను అందించేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

అత్యంత పారదర్శకంగా పేదలకు మాత్రమే అందిస్తున్నామని.. డబుల్ బెడ్రూం ఇండ్ల ఎంపికలో ఎవరి ప్రమేయం లేదన్నారు. లబ్ధిదారులను ఎంపికను ప్రభుత్వ అధికారులకే అప్పగించామని, లబ్ధిదారుల ఎంపికకు కంప్యూటర్ ఆధారిత డ్రా తీస్తున్నట్లు వెల్లడించారు. త్వరలో హైదరాబాద్‌లో గృహలక్ష్మి పథకం ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. పథకంలో భాగంగా ఇండ్ల స్థలాలు ఉన్న వారికి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.3లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

15న 9 మెడికల్ కాలేజీలు ప్రారంభం.. ఆయా జిల్లాల్లో 20 వేల మందితో ర్యాలీలు : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, సెప్టెంబర్ 8:రాష్ట్రంలో ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ ఉండాలన్న లక్ష్యంతో సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయా జిల్లాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రారంభం కాగా, తాజాగా మరో 9 జిల్లాల్లో 9 మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చాయి. ఈ నెల 15వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ ఏకకాలంలో 9 మెడికల్ కాలేజీల తరగతులను ప్రారంభించనున్నారు.

ఈ నేపథ్యంలో మెడికల్ కాలేజీలు ప్రారంభం కానున్న కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలతో మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు శుక్రవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. మెడికల్ కాలేజీల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో 15 నుంచి 20 వేల మందితో భారీ ర్యాలీలు నిర్వహించాలన్నారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో విద్యార్థులకే కాకుండా, అనుంబంధంగా ఏర్పాటయ్యే హాస్పిటల్‌తో స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. మెడికల్ కాలేజీల ఏర్పాటుతో కలిగే ప్రయోజనాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో కార్యక్రమాలు చేపట్టాలి. ఈ కార్యక్రమాల్లో యువతను, విద్యార్థులను భాగస్వాములను చేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ స్వయంగా ఒక మెడికల్ కాలేజీని సందర్శించి తరగతులు ప్రారంభించే అవకాశం ఉన్నదన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కామారెడ్డిలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణకు కేవలం రెండు మెడికల్ కాలేజీలు మాత్రమే దక్కాయన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కూడా ఇవ్వలేదన్నారు. జాతీయ పార్టీల మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. రెండు జాతీయ మోసం చేసినా.. సీఎం కేసీఆర్ మార్గనిర్దేశనంలో దేశంలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఉన్న ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందన్నారు. 15న ఒకేసారి 9 మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభించి చరిత్ర సృష్టించనున్నదని అన్నారు. తెలంగాణ ఇప్పుడు ఆహార ఉత్పత్తిలోనే కాదు.. దేశ ఆరోగ్యానికి కీలకమైన డాక్టర్లను తయారుచేసే కార్ఖానాగా ఎదిగిందన్నారు కేటీఆర్.

దేశంలో అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు గల రాష్ట్రం.. తెలంగాణ

దేశంలో అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు గల రాష్ట్రం.. తెలంగాణ మాత్రమే అని మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతి లక్ష జనాభాకు 22 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయని తెలిపారు. 2014లో చివరి స్థానంలో ఉన్న రాష్ట్రం.. నేడు అగ్రస్థానంలోకి చేరిందన్నారు. ఈ ఏడాది పెరిగిన ఎంబీబీఎస్ సీట్లలో 43 శాతం రాష్ట్రంలోనే పెరిగాయన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమ ఒత్తిడి వల్ల నిజామాబాద్, ఆదిలాబాద్‌లో మాత్రమే మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రం వచ్చిన రోజు తెంలగాణలో ఐదు మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవన్నారు. ఈ ఏడాదితో ఆ సంఖ్య 26కు పెరిగిందన్నారు. సీఎం కేసీఆర్ సంకల్పం మేరకు జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడంతో ఇప్పుడు తెలంగాణ విద్యార్థులు స్వరాష్ట్రంలో ఎలాంటి కష్టం లేకుండా వైద్య విద్యను అభ్యసిస్తున్నారని చెప్పారు. కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుతో అందుబాటులోకి వచ్చిన నూతన వైద్య సౌకర్యాలను ప్రజలకి వివరించాలని ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలకు సూచించారు.

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు అందని జీ 20 ఆహ్వానం

న్యూఢిల్లీ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: జీ20 సమావేశాలసందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిన్నర్ ఇస్తున్న విషయం తెలిసిందే. అయితే ఆ విందు కోసం ఇప్పటికే ఆహ్వాన పత్రికలు వెళ్లాయి. మాజీ ప్రధానులు మన్మోహన్ సింగ్, హెచ్‌డీ దేవగౌడలకు ఆహ్వానం అందించింది. ఢిల్లీలోని భారత మండపంలో 18వ జీ20 సమావేశాలు జరుగుతున్న విషయం తెలిసిందే. దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులకు కూడా ఆహ్వానం వెళ్లింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలకు కూడా ఆహ్వానం వెళ్లినట్లు తెలుస్తోంది.బీహార్ సీఎం నితీశ్ కుమార్‌తో పాటు ఇండియా కూటమిలో ఉన్న తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, జార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్, పంజాబ్ సీఎం భగవంత్‌మాన్ సింగ్, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌లకు ఆహ్వానం అందించింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు మాత్రం ఆహ్వానం అందలేదని ఆఫీసు వర్గాలు వెల్లడించాయి.

ఢిల్లీ డిక్లరేషన్ సిద్ధం : అమితాబ్ కాంత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:జీ20 (ఉ20) సదస్సుకు ఆతిథ్యం ఇచ్చేందుకు దేశ రాజధాని ఢిల్లీ సర్వ సన్నద్ధం కాగా, ఢిల్లీ డిక్లరేషన్ రెడీ అయిందని, నేతలకు డిక్లరేషన్‌ను అందిస్తామని అధికారులు తెలిపారు. ఢిల్లీ డిక్లరేషన్ అభివృద్ధి చెందుతున్న దేశాల గొంతును ప్రపంచ దేశాల ముందుంచుతుందని జీ20 భారత్ దూత అమితాబ్ కాంత్ పేర్కొన్నారు.

జీ20 అధ్యక్ష బాధ్యతను బాలిలో భారత్ చేపట్టినప్పుడు ప్రపంచవ్యాప్తంగా వృద్ధి, ఉత్పాదకత మందగించిన పరిస్థితి నెలకొందని గుర్తుచేశారు. ప్రపంచమంతా ఒకే కుటుంబం అని చాటే వసుధైక కుటుంబం అనే థీమ్‌తో మన అధ్యక్ష బాధ్యతలు ప్రారంభించాలని భారత్ భావిస్తోందని చెప్పారు. భారత్ జీ20 ప్రెసిడెన్సీలో నిలకడతో కూడిన వృద్ధి, వాతావరణ సవాళ్లను ఎదుర్కొనేందుకు కార్యాచరణ ప్రణాళికలు ప్రాధాన్యతాంశాలుగా ఉంటాయని అమితాబ్ కాంత్ పేర్కొన్నారు.

చర్చల నుంచి మెరుగైన సారాంశాలు, ఫలితాలు రాబట్టడం, పోషకాహార ప్రాధాన్యత గుర్తెరగడం వంటివి జీ20 భారత ప్రెసిడెన్సీలో చేపట్టాల్సిన కార్యక్రమాలని చెప్పుకొచ్చారు. వాతావరణ మార్పులపై కార్యాచరణకు అనుగుణంగా హరిత అభివృద్ధి దిశగా ప్రపంచం పయనించాలని తాము కోరుకుంటున్నామని అన్నారు. ఈ అంశాలూ తమ ప్రాధాన్యతాంశాల్లో ఉంటాయని తెలిపారు.

ఇసుకను సరసమైన ధరలకు అందించాలి : మంత్రి మహేందర్ రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 8: రాష్ట్ర ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా, వారికి అవసరమైన ఇసుకను సరసమైన ధరలకు అందించాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి మహేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. గనులు,భూగర్భ వనరుల శాఖపై ఉన్నతాధికారులతో సచివాలయంలో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సీఎస్ శాంతి కుమారి, గనుల శాఖ డైరెక్టర్ కాత్యాయని, టీఎస్ఎండీసీ ఎండీ మల్సూర్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో 2014 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు శాఖ సాధించిన విజయాలను మంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గనుల శాఖ దేశంలోనే అద్వితీయ ప్రగతి సాధించడం అభినందనీయం అని పేర్కొన్నారు. గనుల శాఖలో ఖాళీగా ఉన్న 127 అధికారులు, సిబ్బందిని భర్తీకి సంబంధించిన ప్రతిపాదనలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. సాంకేతికను అనుసంధానం చేసి గనులు,భూగర్భ వనరుల శాఖను బలోపేతం చేయడానికి అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తామన్నారు. గనుల నిర్వహణలో పారదర్శకత కోసం ఇసుకను ఆన్‌లైన్ విధానం ద్వారా అమ్మేందుకు పటిష్టమైన ఏర్పాట్లు ఉన్నాయి. టీఎస్ఎండీసీ సంస్థ దేశంలో పలు అవార్డులను తెచ్చుకోవడం అభినందనీయం అని అన్నారు. గత ఏడేళ్ల కాలంలో రూ.5,444 కోట్లు ఆదాయం ప్రభుత్వానికి సమకూర్చిందని తెలిపారు. రాష్ట్రంలో 101 ఇసుక రీచ్‌ల ద్వారా ఇసుకను సరఫరా చేస్తున్నామని, 400 సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసి అక్రమ నివా రణను అడ్డుకట్ట వేస్తున్నామని తెలి పారు. పట్టా భూముల్లో ఉన్న ఇసుక తదితరాలకు అనుమతులు వేగవంతం చేసేందుకు అన్ని జిల్లా కలెక్టర్లకు లేఖలు వ్రాయా లని అధికారులను మంత్రి ఆదేశించారు.

కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో నిమ్స్ రికార్డు.. 100వ సర్జరీ విజయవంతం

హైదరాబాద్, సెప్టెంబర్ 8: రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరం నడిబొడ్డున ఉన్న నిమ్స్ సరికొత్త రికార్డు సృష్టించింది. భారతీయ ఆరోగ్య సంరక్షణలో చెప్పుకోదగ్గ రికార్డును నెలకొల్పింది నిమ్స్. ఇవాళ 100వ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ చికిత్సను నిమ్స్ వైద్యులు విజయవంతంగా నిర్వహించారు.

అవయవ మార్పిడి ద్వారా ఎంతో మంది ప్రాణాలను కాపాడుతూ.. అసాధారణ మైలురాయికి చేరుకోవడం గొప్ప విషయమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ఈ ఒక్క నెలలోనే 30 రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రపంచంలోని అత్యుత్తమ, అధునాతన వైద్య సేవలను నిరుపేదలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణను ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అంకితభావంతో ఇదంతా సాధ్యమైందని హరీశ్‌రావు తెలిపారు. ఈ అద్భుత విజయం సాధించిన సందర్భంగా నిమ్స్ డైరెక్టర్, డాక్టర్లు, ఇతర సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు హరీశ్‌రావు పేర్కొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం : మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్, సెప్టెంబర్ 8:ప్రజా సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెస్ట్‌మారేడ్‌పల్లి లోని తన నివాసంలో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు షాదీముబారక్ , కల్యాణలక్ష్మి చెక్కులను కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేష్‌తో కలిసి అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్, పింఛన్లు, దళిత బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం లాంటి పథకాలను అందిస్తున్నారని పేర్కొన్నారు.

పేదింటి ఆడపడుచు వివాహానికి రూ. లక్ష 116 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యులు అనితా ప్రభాకర్, నళిని కిరణ్, సీనియర్ నాయకులు టిఎన్. శ్రీనివాస్, తిరుమలగిరి తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం : రాష్ట్ర మంత్రి సబితా ఇంద్రారెడ్డి

రంగారెడ్డి, సెప్టెంబర్ 8: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మహేశ్వరం మండల పరిధిలోని కల్వకోల్ గ్రామానికి చెందిన వంద మంది కాంగ్రెస్ , బీజేపీ నాయకులు గ్రామ సర్పంచ్ థామస్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ లో చేరారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టనున్నారని అన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి తిరుగులేని ఆదరణ లభిస్తుందని అన్నారు. సీఎం కేసీఆర్ (నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతుందని వివరించారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని తెలిపారు.

రాజకీయాలకు అతీతంగా ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకుల మాటలను ప్రజలు నమ్మలేని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన వారిలో

కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు కొందని లక్ష్మణ్, బీజేపీ పార్టీ మాజీ వార్డు సభ్యుడు శేఖర్, బావయ్య, చంద్రశేఖర్, నాగరాజు, లక్ష్మణ్, బండి రాజు, శేఖర్, సత్యనారాయణ తదతరులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి

ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంగోతు రాజునాయక్, నియోజక వర్గ ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, నాయకులు మోతీలాల్ నాయక్, మంత్రి రాజేశ్, లతీఫ్, కొందని శేఖర్, పెంజర్ల గోవర్ధన్, అశోక్, కుమార్, రాజు, రవి, లక్ష్మణ్, బబ్బులు, శ్రీకాంత్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

రాఖీ పౌర్ణమి లక్కీడ్రా విజేతలకు ఆర్టీసీ నగదు పురస్కారాలు

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);. లక్కీడ్రా విజేతలకు ఆర్టీసీ నగదు పురస్కారాలను అందజేసింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల కోసం లక్కీ డ్రాను ప్రకటించింది. ఇందులో గెలుపొందిన వారికి నగదు పారితోషకంతో పాటు సత్కరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 11 రీజియన్ కేంద్రాల్లో లక్కీ డ్రాను నిర్వహించి, ప్రతి రీజియన్‌కు ముగ్గురి చొప్పున 33 మంది విజేతలను అధికారులు ఎంపిక చేశారు.హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మహిళలకు నగదు పురస్కారాలను, అందజేసి సత్కరించారు. ఒక్కో రీజియన్‌లో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10వేల చొప్పున మొత్తం రూ.5.50లక్షల నగదు పురస్కారాలను అందజేశారు. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆగస్టు 30, 31 తేదిల్లో సంస్థ లక్కీ డ్రా నిర్వహించగా.. మహిళా ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన లభించింది. బస్టాండ్లు, ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ల్లో తాము ప్రయాణించిన టికెట్ వెనకాల పేరు, మొబైల్ నంబర్‌ను సేకరించారు.ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన 33 మందికి హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో ఎండీ సజ్జనార్ నగదు పారితోషకాన్ని అందజేశారు. అయితే, కార్యక్రమానికి రీజియన్ల నుంచి వచ్చిన ప్రయాణికులకు ఆర్టీసీ ఉచిత రవాణా సదుపాయం కల్పించింది. ఈ సందర్భంగా లక్కీడ్రా విజేతలు ఆర్టీసీతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ దైనందిత జీవితంలో ఆర్టీసీ బస్సు ఓ భాగమైందని, ప్రతి రోజు లక్షలాది మందిని క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న టీఎస్ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);. లక్కీడ్రా విజేతలకు ఆర్టీసీ నగదు పురస్కారాలను అందజేసింది. రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళల కోసం లక్కీ డ్రాను ప్రకటించింది. ఇందులో గెలుపొందిన వారికి నగదు పారితోషకంతో పాటు సత్కరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 11 రీజియన్ కేంద్రాల్లో లక్కీ డ్రాను నిర్వహించి, ప్రతి రీజియన్‌కు ముగ్గురి చొప్పున 33 మంది విజేతలను అధికారులు ఎంపిక చేశారు.హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ మహిళలకు నగదు పురస్కారాలను, అందజేసి సత్కరించారు. ఒక్కో రీజియన్‌లో ప్రథమ బహుమతి రూ.25 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10వేల చొప్పున మొత్తం రూ.5.50లక్షల నగదు పురస్కారాలను అందజేశారు. రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆగస్టు 30, 31 తేదిల్లో సంస్థ లక్కీ డ్రా నిర్వహించగా.. మహిళా ప్రయాణికుల నుంచి అనూహ్య స్పందన లభించింది. బస్టాండ్లు, ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్ల వద్ద ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్ ల్లో తాము ప్రయాణించిన టికెట్ వెనకాల పేరు, మొబైల్ నంబర్‌ను సేకరించారు.ఈ లక్కీ డ్రాలో గెలుపొందిన 33 మందికి హైదరాబాద్ ఎంజీబీఎస్‌లో ఎండీ సజ్జనార్ నగదు పారితోషకాన్ని అందజేశారు. అయితే, కార్యక్రమానికి రీజియన్ల నుంచి వచ్చిన ప్రయాణికులకు ఆర్టీసీ ఉచిత రవాణా సదుపాయం కల్పించింది. ఈ సందర్భంగా లక్కీడ్రా విజేతలు ఆర్టీసీతో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఎన్నో ఏళ్లుగా తమ దైనందిత జీవితంలో ఆర్టీసీ బస్సు ఓ భాగమైందని, ప్రతి రోజు లక్షలాది మందిని క్షేమంగా, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేస్తున్న టీఎస్ఆర్టీసీ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

జీ20 సదస్సు కోసం ఢిల్లీ చేరుకున్న రష్యా విదేశాంగ మంత్రి

న్యూఢిల్లీ: భారత్ అధ్యక్షతన శనివారం, ఆదివారం జరుగనున్న జీ20 సమ్మిట్ (ఉ20 ాబీఎఎతిబి) శిఖరాగ్ర సదస్సు కోసం పలు దేశాల అధినేతలు ఢిల్లీ చేరుకుంటున్నారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గైర్హాజరు నేపథ్యంలో ఆ దేశ విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ శుక్రవారం ఢిల్లీ చేరుకున్నారు. ఉక్రెయిన్‌తో యుద్ధం దృష్ట్యా ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన మానవతా, ఆర్థిక సమస్యలను ఎదుర్కొనేందుకు జీ20 దేశాలతో కలిసి పనిచేస్తున్నామని భారత్‌కు రాక ముందు సెర్గీ లావ్రోవ్ తెలిపారు. కాగా, ఇటీవల ప్రధాని మోదీకి ఫోన్ చేసిన రష్యా అధ్యక్షుడు పుతిన్, జీ20 సదస్సుకు రాలేకపోతున్నట్లు తెలిపారు. అయితే పుతిన్ వర్చువల్‌గా కూడా సమ్మిట్‌లో పాల్గొనబోరని రష్యా మీడియా పేర్కొంది.

మరోవైపు, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకు పాల్పడినట్లు అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) ఆరోపించింది. ఈ నేపథ్యంలో పుతిన్ అరెస్ట్ కోసం వారెంట్ కూడా జారీ చేసింది. దీంతో అరెస్ట్ భయం వల్ల ఆయన విదేశాల్లో ప్రయాణించడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. దక్షిణ ఆఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో ఇటీవల జరిగిన బ్రిక్స్ సదస్సుకు కూడా పుతిన్ వ్యక్తిగతంగా హాజరుకాలేదు. అయితే వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు.

మంత్రి వేముల సమక్షంలో బీఆర్ఎస్‌లో పలువురు చేరిక

నిజామాబాద్, సెప్టెంబర్ 8:అధికార బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండేందుకు ప్రతిపక్షాలకు చెందిన నాయకులు వారి పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ జనరంజక పాలక, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కి ఆకర్షితులై నిజామాబాద్ జిల్లా ఏర్గట్ల మండలం తడ్‌పాకల్ గ్రామానికి చెందిన యాదవ సంఘం సభ్యులు, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా వారికి వేల్పూర్‌లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కేసీఆర్, తనకు మద్దతుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా తరలివచ్చిన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఎల్లవేళలా అండగా ఉంటానని తడ్‌పాకల్ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.

కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వందమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన

కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని వర్గాల వారి అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సురేందర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు.

నేటి కందం- నేటికి అందం

(సెప్టెంబర్ 9 తెలంగాణా భాషా దినోత్సవం..)

ఉన్నత విద్యలో గుణాత్మక, పరిమాణాత్మక మార్పు సాధ్యమా..!

అఖిల భారత ఉన్నత విద్య సర్వే (ఆల్ ఇండియా సర్వే ఆఫ్ హైయ్యర్ ఎడ్యుకేషన్) 2019-20 వివరాల ప్రకారం యువ భారతంలో ఉన్నత విద్యలో స్థూల నమోదు నిష్పత్తి (గ్రోస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో, జిఈఆర్) గత ఏడాదితో పోల్చితే 26.3 శాతం (37.4 మిలియన్లు) నుంచి 27.1 శాతం (38.5 మిలియన్లు) పెరగడం గమనించారు. అమెరికాలో 86 శాతం, జపాన్‌లో 59 శాతం, జర్మనీలో 30 శాతం ఉన్నత విద్య జీఈఆర్ నమోదు అయ్యిందని గమనించాలి. ప్రపంచ యువ శక్తికి కేంద్ర భాండాగారంగా నిలుస్తున్న భారత్‌లో నేటికీ 18-34 ఏండ్ల యువత 72.9 శాతం ఉన్నత విద్య లేదా టెర్షరీ విద్యకు దూరంగానే ఉన్నారనే కఠిన వాస్తవం బయట పడింది. జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం జిఈఆర్ (స్థూల నమోదు నిష్పత్తి)ని 2035 నాటికి 50 శాతం వరకు పెంచాలని లక్ష్యంగా తీసుకున్నారు. ఈ లక్ష్యాన్ని ఛేదించడానికి ప్రతి ఏట 3.53 శాతం జిఈఆర్‌ను పెంచాల్సి ఉంటుంది. 2011-12 నుంచి 2019-20 వరకు జిఈఆర్ 3.58 శాతం పెరగడం చూశాం. జిఈఆర్‌ను ప్రతి ఏట 3.53 శాతం పెంచడానికి పలు నిర్దిష్ట ప్రణాళికలను పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుంది.

ప్రాథమిక, సెకండరీ విద్యలో నమోదు:

2018-19లో సెకండరీ విద్యలో జిఈఆర్ 30.8 శాతం మాత్రమే ఉంటూ, 69.2 శాతం యువత బడులకు దూరం అయ్యారు. ఉన్నత విద్యలో నమోదు పెంచడానికి సెకండరీ విద్యలోకి అధిక యువతను తీసుకురావలసి ఉంటుంది. పట్టణ ప్రాంతాల్లోనే ఉన్నత విద్యా సంస్థలు ఉండడం కూడా గ్రామీణ యువతకు ఉన్నత విద్య అందని ద్రాక్షే అవుతున్నది. 1949 రాధాకృష్ణన్ విద్యా కమీషన్, 1964-66 కోఠారీ కమీషన్ ప్రతిపాదనల ప్రకారం చిన్న స్థాయి నాణ్యమైన కళాశాలలను అనేకం ఎక్కువ ప్రాంతాల్లో విస్తరించాలని సూచించారు.

దీనికి విరుద్ధంగా 2016లో ఇండియాలో 51,649 కళాశాలల్లో 35.7 మిలియన్ల విద్యార్థులు నమోదు కాగా, చైనాలో 2,596 కళాశాలల్లో 41.8 మిలియన్ల విద్యార్థుల నమోదు గమనించారు. నేడు దేశవ్యాప్తంగా 1072 యూనివర్సిటీలు (56 సెంటిరల్ యూనివర్సిటీలు, 459 రాష్ట్ర యూనివర్సిటీలు, 127 డీమ్డ్ యునివర్సిటీలు, 430 ప్రైవేట్ యూనివర్సిటీలు) ఉన్నత విద్య వ్యాప్తి సేవలు అందిస్తున్నాయి. భారత్‌లో దూరవిద్య సంస్థలు ప్రతి ఏట పెరగడం లేదు.

స్వయమ్ పథకం సహాయంతో ఆన్‌లైన్ ఓపెన్ కోర్సులు అందించినా ఫలితం ఆశించినట్లుగా కనిపించడం లేదు. మన దేశంలో 10.7 శాతం ఇండ్లలో మాత్రమే కంప్యూటర్లు ఉండడం, 23.8 శాతం మందికి ఇంటర్నెట్ వసతి అందుబాటులో ఉండడం ప్రతిబంధకంగా మారింది.

ఉన్నత విద్యలో క్వాలిటీ - క్వాంటిటీ మధ్య సంఘర్షణలు:

యువభారతంలో ఉన్నత విద్య అందరికీ అందుబాటులోకి రావడానికి దేశవ్యాప్తంగా కళాశాలలు నెలకొల్పాల్సి ఉంటుంది. కళాశాలలు పెంచడంతో పాటు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవాలి. నేటి భారత ఉన్నత విద్య సంస్థలు (కళాశాలలు, యూనివర్సిటీలు) అర్హతగల అధ్యాపకులు, మౌళిక వసతులు, ప్రయోగశాలల నాణ్యత లాంటి పలు గంభీరమైన కొరతలతో కూడిన సమస్యలతో సతమతం అవుతూ, నాణ్యమైన విద్య బోధనలో ప్రమాణాలకు తిలోదకాల ఇస్తున్నారు. నేడు టీచర్ : విద్యార్థి నిష్పత్తి 1:28 ఉండగా, 1: 15 శాతానికి చేరాల్సి ఉంది.

ఈ సమస్యను అధిగమించడానికి 3.3 మిలియన్ల అధ్యాపకులు అదనంగా అవసరం అవుతారు. ఉన్నత విద్య పూర్తి చేసిన యువత నాణ్యత ప్రమాణాలకు దూరంగా నిరుద్యోగులుగా లేదా అర్హతకు తగిన ఉద్యోగం దొరక్క నిరాశలో మునిగి పోతున్నారు. డిగ్రీ పట్టాలు ఉన్న యువతలో ఉద్యోగ సాధన నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస సంపదలు, సాంకేతిక నైపుణ్యాలు, పాఠ్యాంశాల విద్యా ప్రమాణాలు కొరవడుతున్నాయి.

విశ్వ స్థాయి నాణ్యతలు అందించాల్సిన విశ్వవిద్యాలయాలు అర్హతగల అధ్యాపకుల కొరత, పరిశోధనలకు మంగళం పలకడం, వసతుల లేమి లాంటి సమస్యలతో ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నాయి. ఆర్థికంగా వెనుకబడిన పేదలు, యసి, యస్‌టి, మహిళ వర్గాలను ప్రొఫెషనల్, ఒకేషనల్ విద్య గొడుగులోకి చేర్చుతూ ప్రోత్సహించాల్సి ఉంది.

విద్యా ప్రమాణాలు - ఉద్యోగ సాధనలు:

నేడు డిగ్రీ పూర్తి చేసిన 95 శాతం యువతలో విద్యా ప్రమాణాలు పాతాళంలో ఉన్నాయని, వీరికి అర్హతకు తగిన ఉద్యోగ ఉపాధులు దొరకడం అసాధ్యమని తెలుస్తున్నది. కంప్యూటర్ సైన్స్, ఐటి ఇంజనీరింగ్‌లో డిగ్రీ పొందిన యువతలో 1.4 శాతం మాత్రమే ప్రోగ్రామ్‌లను కచ్చితంగా వ్రాయగలిగే సామర్థ్యం ఉందని తేలడం విచారకరం. ఉన్నత విద్యా సంస్థలు సెలబస్‌ను పూర్తి చేశామని ప్రకటించడం, పరీక్షల్లో పాస్ చేయించడం మాత్రమే తమ కర్తవ్యమని భావిస్తున్నాయి. విద్యతో పాటు వివేకం, నైపుణ్యాలను పెంపొందించే బాధ్యతలను విస్మరించడంతో 'ఉన్నత' విద్య 'ఉత్త' విద్యగానే మిగిలిపోతున్నది. అక్కరకు రాని, నాణ్యతలేని విద్య యువతకు శాపంగా మారుతున్నది. స్థూల నమోదు నిష్పత్తి పెంచడానికి ఎక్కువ (క్వాంటిటీ) కళాశాలలు, విద్యాలయాలు నెలకొల్పాల్సి ఉంటుంది. క్వాంటిటీ పెంచుతూ క్వాలిటీని నిర్లక్ష్యం చేస్తే యువశక్తి బూడిదలో పోసిన పన్నీరు అవుతుంది. నాణ్యమైన ఉన్నత విద్యా సంస్థలను పెంచుతూ, భారత యువతకు విశ్వ స్థాయి విద్యను అందించే కృషి జరగాలని ఆశిద్దాం. నేపటి ప్రపంచానికి మన యువభారతం దీపస్తంభం కావాలని కోరుకుందాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

పీడిత ప్రజలసమస్యలపైనే ఆయన పోరాటం...

- ఆయనను అన్నా..అనిపిలిస్తే...సమస్య మాయమై పోతుంది

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మార్మోగుతున్న బోడెపూడి రాజాపై ప్రత్యేక కథనం...ఆయన పేరును పరిచయం చేసుకోవాల్సిన అవసరం లేదు. ప్రజలకు సమస్య ఉందని ఆయనకు తెలిస్తే చాలు... మనస్సు చలించిపోయి నిమిషాల్లో సమస్య దగ్గర వాలిపోతాడు. ఆయనే బోడపూడి ట్రస్ట్ చైర్మన్ బోడిపూడి రాజా. ప్రస్తుతము ఉమ్మడి జిల్లాకు ఆయన పేరు పరిచయం అక్కర్లేదు. ఎందుకంటే నిత్యం ప్రజల కొరకు, ప్రజల సమస్యల కొరకు, పీడిత, తాడిత, దళిత, గిరిజన వర్గాల సమస్యలపై...నిరంతరం ఆయన చేస్తున్న కృషి జిల్లా ప్రజలు మరువలేనిది. ఇటీవల ప్రస్తుత రాజకీయాలకు విరామం ప్రకటించి, ప్రజల సమస్యలే జెండాగా, యూత్ ఐకాన్ గా, మంచి ఫాలోయింగ్ తో దూసుకుపోతున్న బోడేపూడి రాజానీ పలువురు రాజకీయ నాయకులు, మేధావుల, రచయితలు, కుల సంఘనాయకులు, పలువురు అభినందిస్తున్నారు. నిత్యం ఏదో ఒక సమస్యపై పోరాడుతూ, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, నిత్యం ప్రజల్లో ఉండటమే ఆయన నైజం. సమస్యను తీర్చడంతో పాటుగా, పూట గడవని నిరుపేదలకు నిత్య అవసర సరుకులను అందిస్తున్నారు. ఇలా ఒకరోజు, రెండురోజులు, కాదు, నిరంతర ప్రక్రియగా కొనసాగుతూనే ఉంది. అందరి నాయకుల లాగా హంగు ఆర్భాటాలు లేకుండా ఏదో రాజకీయ లబ్ధి కోసం కాకుండా నిత్యం జనం సమస్యలపై పరితపిస్తున్నాడు. కరోనా కష్టకాలంలో కూడా అనేక మంది నిరుపేదలకు నిత్యవసర సరుకులతో.. పాటుగా ఇతరేతర వస్తువులను అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ప్రస్తుత బోడపుడి ట్రస్ట్ చైర్మన్ గా ఉన్న ఆయన వయస్సు చిన్నదే గాని మనసు మాత్రం చాలా పెద్దది, గొప్పది. ప్రస్తుత రాజకీయ నాయకులు ఫోటో ఫోజుల కోసం అరకోరా నిత్యవసర సరుకులు పంచిన చిత్రాలు కళ్ళముందే కదలాడుతున్నాయి. కానీ తను అటువంటివాడు కాదు. ప్రజల సమస్యలను ప్రధాన ఎజెండాగా ఎత్తుకొని ప్రజల్లో కలియ తిరుగుతున్నాడు. ఇలా జనం సమస్యలపై నిరంతరం తపిస్తూ పోరాడుతున్న బోడపూడి రాజాను పలువురు అభినందిస్తున్నారు.

- సమస్య ఎక్కడుందా..! -అనివెతికే మనస్సుతనది...

ముగ్గురు ఇన్స్ స్పెక్టర్లు, అయిదుగురు ఎస్సైల బదిలీ.. ఉత్తర్వులు జారీ చేసిన సీపీ రంగనాథ్

వరంగల్, సెప్టెంబర్ 8:వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ముగ్గురు ఇన్‌స్పెక్టర్లు, అయిదుగురు సబ్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. ఎన్నికల సమయంలో అత్యంత ముఖ్యమైన స్పెషల్ బ్రాంచ్ విభాగంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి ప్రాధాన్యతనిచ్చారు. ఎన్నికల వేళ అభ్యర్థులకు సంబంధించిన ప్రచార పర్వాలు, ఘర్షణలు, అల్లర్లు, తదితర విషయాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదికలు పంపించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో వేకన్సీ రిజర్వులో ఉన్న ఇన్‌స్పెక్టర్లను స్పెషల్ బ్రాంచ్ లో పోస్టింగ్స్ ఇస్తూ పోలీస్ కమిషనర్ చర్యలు చేపట్టారు. వరంగల్ సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కె. సూర్య ప్రసాద్ ను వరంగల్ అర్బన్ మహిళా పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ఉత్తర్వులు జారీచేశారు.

ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్తు

-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ

మహబూబాబాద్,సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ అన్నారు. తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలోని అమ్మాపురం క్లస్టర్ గ్రామాల రైతులతో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిహెచ్ఎస్ఓ సూర్యనారాయణ మాట్లాడుతూ సాంప్రదాయ నూనగింజల ఆయిల్ ఫామ్ పంట నూనె దిగుబడి 4 నుండి 5 రెట్లు అధికంగా ఉంటుందని ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన తర్వాత 4 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వరకు నిరంతర దిగుబడితో నిరంతర ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని తెగుళ్లు, చీడపీడలు ఇతర పంటలతో పోలిస్తే ఆయిల్ ఫామ్ సాగులో చాలా తక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు.

ఆయిల్ ఫామ్ పంట తుఫాను, వడగండ్ల వానలు మొదలగు ప్రకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుంటుందని దీనికి కోతుల బెడద,అడవి పందుల బెడద, దొంగల బెడద, ఆయిల్ ఫామ్ పంటలకు ఉండదని ఆయిల్ ఫామ్ సాగులో ఖర్చు చాలా తక్కువగా, కూలీల అవసరం చాలా తక్కువ వరకు ఉంటుందని ఒక వ్యక్తి పది ఎకరాల ఆయిల్ ఫామ్ తోటను సులువుగా పర్యవేక్షించొచ్చని ఆయన అన్నారు.

ఆయిల్ ఫామ్ సాగు వల్ల నిరంతర దిగుబడి ఆదాయంతో రైతుల ఆర్థిక పురోగతి అత్యున్నత దశకు చేరుకొని రైతు మాత్రమే కాకుండా రైతుల భావితరాలు కూడా ఆయిల్ ఫామ్ తో లబ్ధి పొందే అవకాశం ఉందని ఇతర పంటలతో పోలిస్తే ఖర్చులు పోను ఆయిల్ ఫాం సాగు వలన ఏడాదికి ఎకరాకు నికరంగా లక్ష రూపాయలు ఆదాయం మిగులుతుందని ఆయన తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం కోసం అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న, పత్తి బొబ్బర్లు, పెసర్లు,కందులు, ఉలువలు,పొద్దు తిరుగుడు, అరటి, బొప్పాయి, వేరుశనగలాంటి పంటలు పండించవచ్చు అని ఐదు సంవత్సరాల తర్వాత కూడా కోకో మరియు పొట్టి మిరియాలు మొదలగు పంటలను అంతర పంటలుగా పండించి అదనపు ఆదాయాన్ని పొందవచ్చని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి సిహెచ్ రాకేష్, మండల వ్యవసాయ అధికారి కుమార్, గుర్తురు గ్రామ సర్పంచ్ రవీంద్ర చారి, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు తమ్మెర వీరభద్ర రావు, వ్యవసాయ విస్తరణాధికారులు దీపిక, జమున, అమ్మాపురం గ్రామ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లి యాకయ్య, రైతులు తీగల సంజీవరెడ్డి,గట్టు వెంకన్న, ముడుపు రాజిరెడ్డి,పుల్లారెడ్డి, చీకటి వెంకన్న, బానోత్ సోమల నాయక్, గుగులోతు రమేష్ నాయక్, టి ఎస్ ఆయిల్ పేడ్ సంస్థ ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కార్పొరేషన్‌కు మంత్రి కేటీఆర్100కోట్ల నిధులు

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): తన విజ్ఞప్తి మేరకు నిధులు మంజూరు చేసినందుకు ఖమ్మం ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ. మంత్రిగా నాలుగేళ్ళ పదవీకాలం పూర్తిచేసుకుంటున్న సందర్భంగా మంత్రి పువ్వాడ కు అభినందనలు తెలుపుతూ జీవో కాపీని అందజేసిన మంత్రి కేటీఆర్. రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ నాలుగేళ్ళ పదవీకాలం పూర్తిచేసుకుంటున్న శుభ సందర్భంగా ఖమ్మంకు మరోసారి నిధుల వరద పారించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కేటీఆర్ కి చేసిన విజ్ఞప్తి మేరకు టియుఎఫ్ఐడీసీ (తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ద్వారా ఖమ్మంకు రూ.100 కోట్ల నిధులను విడుదల చేశారు. శుక్రవారం ఐటి మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదగా జీవో కాపీని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి అందజేశారు. ఖమ్మం అభివృద్ధికి మరో రూ.100 కోట్ల నిధులు ఇచ్చిన సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం ప్రజల తరుపున కేటీఆర్ కి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తి చేసుకున్న అజయ్ కుమార్ కి కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

సమీకృత కలెక్టరేట్‌లోని కార్యాలయాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

-సిబ్బంది సమయపాలన పాటించాలి.

మెదక్, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి):మెదక్ లోని నూతన సమీకృత కలెక్టరేట్ కార్యాలయం లోని వివిధ శాఖల కార్యాలయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి పరిశీలించారు. కలెక్టరేట్లో ఉన్న అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. కలెక్టరేట్లోని అన్ని శాఖల కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. వారంలో రెండుసార్లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని గార్డెను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వాహనాలను నిర్ణీత ప్రదేశాలలో పార్కింగ్ చేయాలన్నారు. సందర్భంగా కలెక్టరేట్ లోని సెక్యూరిటీ సిబ్బంది, స్వీపర్లు, ప్లంబర్లు, ఎలక్ట్రిషన్లకు యూనిఫామ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జి వెంకటేశ్వర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చిట్యాల వాగుపై హై లెవెల్ బ్రిడ్జి వెంటనే నిర్మించాలి -సర్పంచ్ ఎర్రబెల్లి

మెదక్, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి):చిట్యాల గ్రామంలో ఉన్న వాగు గడిచిన 75 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంది. వర్షాకాలంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సమయంలో వాగుదాటి వేరే ఊరికి వెళ్లాలంటే అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో ప్రజలు వెళ్లాల్సి వస్తుంది. వాగుకి అవతలి వైపున చిట్యాల గ్రామానికి చెందిన డంపింగ్ యార్డ్, స్మశాన వాటిక ఉండడంతో అక్కడికి వెళ్లాలంటే దాదాపు 15 కిలోమీటర్లు ప్రయాణించి వెళ్లాల్సి వస్తుందనీ గ్రామ సర్పంచ్ ఎర్రబెల్లి రామ్మోహన్ రావు అన్నారు. చిట్యాల వాగుపై బ్రిడ్జి నిర్మాణం కోసం 6 కోట్ల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మించకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, జిల్లా మంత్రి హరీష్ రావు, స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చొరవ తీసుకుని వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.

బైక్ ను ఢీకొన్న కారు-నలుగురు దుర్మరణం

అమరావతి, సెప్టెంబర్ 8:బైక్ ను కారు ఢీకొన్న ఘటనలో నలుగురు మృతిచెందిన విషాద ఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరు జిల్లాలో చోటుచేసుకుంది. నగరి వద్ద బైక్ ను కారు ఢీకొంది. ఈ ఘటనలో బైక్ పై వెళ్తున్న ముగ్గురితో పాటు కారు డ్రైవర్ మృతిచెందారు. అలాగే కారులోని ఒక మహిళ, బైక్ పై ఉన్న ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ప్రమాద ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

మహబూబాబాద్, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): బీఆర్ఎస్ లోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉన్నాయి. అభివృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి వెల్లువలా బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా తొర్రూరు మండలం సోమవారపు కుంట తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ అధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ..మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధికి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. నూతనంగా పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గెలువడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాత గాయాలు, బోగస్ సర్టిఫికెట్లు.. విద్యార్థులు చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎలా: సీపీ రంగనాథ్

వరంగల్, సెప్టెంబర్ 8: కేయూ ఇన్సిడెంట్‌పై, ఏబీవీపీ విద్యార్థుల ఆరోపణలపై వరంగల్ సీపీ రంగనాథ్ స్పందించారు. వారి ఆరోపణల్లో వాస్తవం లేదని, కొంతమంది స్టూడెంట్స్ వీసీ చాంబర్ డోర్ పగలగొట్టి, కంప్యూటర్లు ధ్వంసం చేశారని.. వీళ్లే గతంలో బైరి నరేశ్‌పై దాడి చేశారని అన్నారు.

పాత గాయాలు చూపి బోగస్ సర్టిఫికెట్లతో కోర్టును తప్పుదోవ పట్టించారని సీపీ చెప్పారు. ఈ సందర్భంగా మీడియాతో ఇవ్వాల (గురువారం) మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు.

"కేయూ వీసీ కళ్లలో ఆనందం చూసేందుకు నేను గన్ పెట్టి బెదిరించానని కేయూ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. నేనే దగ్గరుండి కొట్టానని చెబుతున్నారు. నాపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదు. కొంతమంది ఏబీవీపీ విద్యార్థులు వీసీ చాంబర్ డోర్ పగలగొట్టి, కంప్యూటర్లు ధ్వం సం చేశారు. ఈ విద్యార్థులే ఫిబ్రవరి 28న బైరి నరేష్ పై దాడి చేశారు.

వైద్య పరీక్షల బోగస్ సర్టిఫికెట్లు పెట్టారని ఆరోపించారు. తమను పోలీసులు కొట్టారని మెజిస్ట్రేట్ ముందు కూడా చెప్పారు. పాత గాయాలు చూపి జడ్జిని కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. ఇలాంటి ఆరోపణలు మాకు కొత్తకాదు. కేయూలో చాలా సంఘాలు ఉన్నా.. కొందరే ఇలా చేశారు.

చట్టాన్ని చేతిలోకి తీసు కుంటే ఊరుకోబోమని ముందే హెచ్చరించాం.. అయినా విద్యార్థులు పట్టించుకోలేదు. కేయూలో తప్పులు జరిగితే చట్టం, కోర్టుల పోరాడవచ్చు కానీ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎలా" అని సీపీ రంగనాథ్ ప్రశ్నించారు.

విద్యుత్ షాక్ తో.. యువకుడు మృతి

కర్నూలు, సెప్టెంబర్ 8: కోడుమూరు నియోజకవర్గం, బెళగల్ మండలం, పోలకల్ గ్రామంలో వీరన్న (22) అనే యువకుడు విద్యుత్ షాక్ తో శుక్రవారం మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మేకకు గడ్డి తీసుకుని వస్తానని చెప్పి ఇంటికి దగ్గరలో ఉన్న రావి చెట్టు ఎక్కి కొమ్మలు కొస్తుండగా.. పైన ఉన్న విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మరణించాడని తెలిపారు. మృతునికి భార్య, ఒక నెల పాప ఉన్నారు.

16వ తేదీన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల వెట్ రన్‌ను ప్రారంభం

హైదరాబాద్ సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 16వ తేదీన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల వెట్ రన్ ను ప్రారంభించనున్నారు. నార్లాపూర్ ఇన్ టేక్ వద్ద స్విచ్ ఆన్ చేసి ప్రారంభిస్తారు. ప్రపంచంలోనే భారీ పంపులతో ఎత్తిపోతలకు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు సిద్ధమైంది. 2 కిలో మీటర్ల దూరంలోని నార్లపూర్ రిజర్వాయర్‌లోకి నీటి ఎత్తిపోత జరగనుంది. ఈ సందర్భంగా కృష్ణమ్మ తల్లికి సీఎం కేసీఆర్ ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అదే రోజు భారీ బహిరంగ సభ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి పాలమూరు రంగారెడ్డి జిల్లాల్లోని పల్లె పల్లె నుంచి ప్రజలు, గ్రామ సర్పంచులు హాజరుకానున్నారు. ఎత్తిపోతల కృష్ణమ్మ జలాలను కలశాలతో ప్రతి గ్రామానికి తీసుకుపోయి ఈనెల 17న ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలోని ప్రతీ గ్రామంలో ప్రజలు, గ్రామ సర్పంచులు దేవుళ్ళ పాదాలకు అభిషేకం చేయనున్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం అడ్డంకులు తొలిగి కొలిక్కి వచ్చినందుకు గ్రామాల్లోని దేవాలయాల్లో స్వామివారి పాదాలను పాలమూరు జలాలతో అభిషేకం చేసి మన మొక్కులు చెల్లించు కుందామని, దక్షిణ తెలంగాణకు పండుగ రోజని అన్నారు. ఎన్నో మొక్కులు మొక్కితే, దైవకృపతో, ఇంజనీర్ల కృషితో, పాలమూరు ఎత్తిపోతల పథకం అడ్డంకులు అధిగమించి సాకారమైందని, కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసిన స్ఫూర్తితో పాలమూరు-రంగారెడ్డిని పూర్తి చేయాలనుకున్నామని, పట్టుదలతో పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలను కొలిక్కి తేవడానికి జరిగిన కృషిలో కీలక పాత్ర పోషించిన సీఎంవో అధికారులకు, ఇరిగేషన్ ఉన్నతాధికారులకు ధన్యవాదాలు, శుభాకాంక్షలు తెలిపారు. పర్యావరణ అనుమతులతో పాటు అనేక అడ్డంకులను అధిగమించి చేపట్టిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో దక్షిణ తెలంగాణలోని పల్లె పల్లెకు తాగునీరు, సాగునీరు అందనుందని, బంగారు తెలంగాణ లక్ష్యం సంపూర్ణం కానున్నదని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు.

జి-20 యొక్క దృష్టికోణం గురించి వెల్లడించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:జి-20 కి భారతదేశం అధ్యక్షత బాధ్యత ను వహిస్తూ ఉండడాన్ని గురించి ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ఆలోచనల ను వ్యక్తం చేశారు. మనిషి ని కేంద్ర స్థానం లో నిలుపుతూ ప్రపంచీకరణ సాగాలనే విషయం లో జి-20 యొక్క దృష్టికోణం మరియు మానవ ప్రగతి ని ముదుకు తీసుకు పోవడం లో సామూహిక భావన కు పూచీ పడడానికి సంబంధించి సంపాదకీయం పేజీ లో వ్రాసిన ఒక లేఖ లో తన అభిప్రాయాల ను తెలియజేశారు.

"దిల్లీ లో జి-20 శిఖర సమ్మేళనం ఆరంభం అవుతుండగా, జి-20 కి భారతదేశం అధ్యక్షత వహిస్తూ ఉన్న పరిణామం పైన, మనిషి ని కేంద్ర స్థానం లో నిలబెడుతూ ప్రపంచీకరణ ను సాధించడం లో మరియు మానవ ప్రగతి ని ముందుకు తీసుకు పోవడం లో సామూహిక భావన కు పూచీపడడానికని మేం ఎటువంటి కార్యాల ను చేశామో వివరిస్తూ నేను సంపాదకీయం పేజీ లో ఓ వ్యాసాన్ని వ్రాశాను." అని పేర్కొన్నారు.

ఓటరు జాబితా రూపొందించడానికి చర్యలు చేపట్టాలి : జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా రూపకల్పన పై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటరు నమోదుకు ఈ నెల 19 వరకు గడువు ఉన్నట్లు, అర్హులైన ప్రతిఒక్కరు ఓటుహక్కు పొందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత నెల 26, 27, ఈ నెల 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యాచరణ చేపట్టి, ప్రతి పోలింగ్ కేంద్రంలో బూత్ లెవల్ అధికారులను, ఫారం-6,7,8 లతో అందుబాటులో ఉంచి కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. అట్టి ప్రత్యేక కార్యాచరణ లో ఫారం-6 క్రింద 12084, ఫారం-7 క్రింద 3044, ఫారం-8 క్రింద 4359 దరఖాస్తులు అందినట్లు ఆయన అన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఫారం 6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులపై విచారణ జరుపుతున్నట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు సైతం బూత్ స్థాయి అధికారులకు సహకరిస్తూ స్పష్టమైన జాబితా రూపొందించడానికి సహకరించాలని ఆయన అన్నారు. జాబితా పరిశీలించి ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే అధికారుల దృష్టికి తేవాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ప్రతి బుధవారం, జిల్లా స్థాయిలో ప్రతి గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. ప్రముఖుల ఓట్లు జాబితాలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఏర్పాటుచేసిన ఇవిఎం డిమాన్ స్ట్రేషన్ కేంద్రాలను ఇప్పటివరకు 1247 8 మంది సందర్శించినట్లు,11630మంది మాక్ ఓట్ వేసినట్లు ఆయన తెలిపారు. జిల్లాలో మొబైల్ డిమాన్ స్ట్రేషన్ వాహనాలు 822 పోలింగ్ కేంద్రాలలో ప్రచారం చేపట్టి, ప్రజల్లో ఓటుహక్కు గురించి, ఇవిఎంల ద్వారా ఓటు వేసే విధానం గురించి అవగాహన కల్పించినట్లు ఆయన అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎలక్షన్ డిటి అన్సారీ,అఫ్ పార్టీ ప్రతినిధులు ఎన్.తిరుమల రావు, పి.శ్రీనివాస్, సీపీఐ పార్టీ ప్రతినిధి పి. వెంకటేశ్వరరావు, ఐఎన్ సి ప్రతినిధి ఎన్.సత్యం బాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఎల్.నతీష్, టిడిపి ప్రతినిధులు కె.కరుణాకర్, పిటిఆర్.కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దేవుడి చుట్టూ ప్రదక్షిణలు చేశాడు.. కానీ కోరిక ఫలించలేదు

-పెళ్లి కుమార్తె దొరకడం లేదనే కోపంతో ఏకంగా శివలింగాన్నే అపహరించాడు

లక్నో సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూస్);ఓ యువకుడు తనకు పెళ్లి కావాలని ఎన్నో పూజలు చేశాడు. దేవుడి చుట్టూ ప్రదక్షిణలు చేశాడు. కానీ ఆ కోరిక ఫలించలేదు. దీంతో తనకు పెళ్లి కుమార్తె దొరకడం లేదనే కోపంతో ఏకంగా శివలింగాన్నే అపహరించాడు. ఈ ఘటన ఉత్తరప్రదేశ్‌లోని కౌశంభి జిల్లాలో వెలుగు చూసింది.కౌశంభి జిల్లాకు చెందిన చోటూ అనే యువకుడు ప్రతి రోజు స్థానికంగా ఉన్న భైరవ బాబా టెంపుల్‌కు వెళ్లేవాడు. తనకు త్వరగా పెళ్లి కావాలని, మంచి అమ్మాయి దొరకాలని దేవుడిని చోటూ ప్రార్థించేవాడు. అలా కనీసం నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు చేశాడు చోటూ. చివరకు అమ్మాయి దొరక్కపోవడంతో.. అసహనానికి గురైన చోటూ ఆగస్టు 31న శివలింగాన్ని అపహరించాడు.అయితే శివలింగం కనిపించకపోవడంతో మిగతా భక్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఆలయం వద్దకు చేరుకున్న పోలీసులు.. భక్తులను విచారించారు. చోటూ అనుమానాస్పదంగా కనిపించడంతో.. పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, చేసిన నేరాన్ని అంగీకరించాడు. తాను ఎన్నో పూజలు చేసినప్పటికీ, అమ్మాయి దొరక్కపోవడంతోనే విసుగు చెంది శివలింగాన్ని అపహరించినట్లు తెలిపాడు చోటూ. ఆలయానికి సమీపంలో చెట్ల పొదల్లో దాచిపెట్టిన శివలింగాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధం కండి -టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు

అమరావతి, సెప్టెంబర్ 8:రాబోయే కురుక్షేత్ర యుద్ధానికి ప్రజలంతా సిద్ధంగా ఉండి అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్ళతోసహా పెకిలించాలని మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు .మీ భవిష్యత్ కు నాది గ్యారంటీ అంటూ భరోసానిచ్చారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా రాయలసీమ జిల్లాల్లో పర్యటిస్తున్న టిడిపి అధినేత చంద్రబాబు గురువారం ఉమ్మడి అనంతపురం జిల్లా గుత్తిలో పర్యటన ముగించుకొని ఉమ్మడి కర్నూలు జిల్లా డోన్ నియోజకవర్గం ప్యాపిలి కి చేరుకున్నారు. జిల్లాలోకి ప్రవేశించిన టిడిపి అధినేత చంద్రబాబుకు డోన్ టిడిపి ఇన్చార్జ్ ధర్మారం సుబ్బారెడ్డి తో పాటు నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ ,మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ,టిడిపి రాష్ట్ర కార్యదర్శులు వై నాగేశ్వరరావు యాదవ్ వలసల రామకృష్ణాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు .చంద్రబాబు రాక సందర్భంగా ప్యాపిలి పట్టణ వీధులన్నీ పసుపు తోరణాలతో అలంకరించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ అధినేతకు అడుగడుగునా జన నీరాజనాలు పలికారు.

20వ ఏశియాన్-ఇండియా సమిట్‌లో మరియు 18వ ఈస్ట్ ఏశియా సమిట్‌లో పాలుపంచుకొన్న ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2023 సెప్టెంబర్ 7 వ తేదీ నాడు జకార్తా లో ఇరవయ్యో ఏశియాన్-ఇండియా సమిట్ లో మరియు పద్దెనిమిదో ఈస్ట్ ఏశియా సమిట్ (ఇఎఎస్) లో పాలుపంచుకొన్నారు.

ఏశియాన్-ఇండియా సమిట్ లో ప్రధాన మంత్రి ఏశియాన్-ఇండియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత గా బలపరచడం గురించి మరియు తత్సంబంధి భవిష్య రూపురేఖల ను రూపొందించడం గురించి ఏశియాన్ భాగస్వాముల తో కలసి విస్తృతం గా చర్చించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం లో ఏశియాన్ కు ఉన్నటువంటి ప్రాముఖ్యాన్ని ప్రధాన మంత్రి పునరుద్ఘాటించారు. ఇండో-పసిఫిక్ ఓశన్స్ ఇనిషియేటివ్ (ఐపిఒఐ) మరియు ఏశియాన్స్ అవుట్ లుక్ ఆన్ ద ఇండో-పసిఫిక్ (ఎఒఐపి) ల మధ్య మేలు కలయికల ను గురించి ఆయన ప్రముఖం గా ప్రస్తావించారు. ఆయన ఏశియాన్-ఇండియా ఎఫ్ టిఎ (ఎఐటిఐజిఎ) యొక్క సమీక్ష ను ఒక కాలబద్ధ పద్ధతి న పూర్తి చేయవలసిన అవసరం ఎంతయినా ఉందని కూడా నొక్కి చెప్పారు.

ఇండియా-ఏశియాన్ సహకారాన్ని బలపరచుకొనేందుకు గాను కనెక్టివిటీ, డిజిటల్ ట్రాన్స్ ఫర్ మేషన్, వ్యాపారం మరియు ఆర్థిక సహకారం, సమకాలీన సవాళ్ళ కు పరిష్కారం, ప్రజల మధ్య పరస్పరం సంబంధాలు, ఇంకా వ్యూహాత్మకమైన సహకారాన్ని గాఢతరం చేయడం వంటి అంశాల ను చేర్చుతూ 12 అంశాల ప్రతిపాదన ను నివేదించారు. అవి ఈ క్రింది విధం గా ఉన్నాయి:

సముద్ర సంబంధి సహకారం విషయం లో ఒక సంయుక్త ప్రకటన కు మరియు ఆహార భద్రత కు సంబంధించి మరొక సంయుక్త ప్రకటన కు ఆమోదాన్ని తెలపడమైంది.

ఈ శిఖర సమ్మేళనం లో భారతదేశం మరియు ఏశియాన్ నేతల కు అదనం గా, తిమోర్- లెస్తె పర్యవేక్షకురాలు హోదా లో పాలుపంచుకొంది.

ప్రధాన మంత్రి పద్దెనిమిదో ఈస్ట్ ఏశియా సమిట్ లో పాల్గొని, ఇఎఎస్ యంత్రాంగం యొక్క ప్రాముఖ్యాన్ని పునరుద్ఘాటించారు; దాని కి మరింత బలాన్ని సమకూర్చడం లో సాయపడతామని మరో మారు నొక్కి పలికారు. ఏశియాన్ ను కేంద్ర స్థానం లో నిలిపేందుకు భారతదేశం సమర్థన ను అందిస్తుంది అంటూ ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు; స్వతంత్రమైనటువంటి, దాపరికాని కి తావు లేనటువంటి మరియు నియమాల పై ఆధారపడి పని చేసేటటువంటి ఇండో-పసిఫిక్ అస్తిత్వాని కి పూచీ పడదాం అంటూ ఆయన పిలుపు ను ఇచ్చారు.

ప్రధాన మంత్రి భారతదేశం మరియు ఏశియాన్ ల మధ్య ఇండో-పసిఫిక్ సంబంధి దృష్టికోణాల మేలు కలయిక ఎంతైనా అవసరమని ప్రముఖం గా చాటారు. క్వాడ్ యొక్క దార్శనికత లో ఏశియాన్ ది కీలక పాత్ర అని ఆయన తేటతెల్లం చేశారు.

ఉగ్రవాదం, జలవాయు పరివర్తన, భోజనం మరియు ఔషధాలు సహా అవసర వస్తువుల కోసం ఆటు పోటుల ను తట్టుకొని నిలబడగలిగే సప్లయ్ చైన్స్, ఇంకా శక్తి రంగం యొక్క భద్రత సహా ప్రపంచ స్థాయి సవాళ్ళ ను ఎదుర్కొని పరిష్కరించుకోవడం కోసం సహకార పూర్వకమైన వైఖరి ని అవలంభించాలని కూడా ప్రధాన మంత్రి పిలుపు ను ఇచ్చారు. జలవాయు పరివర్తన రంగం లో భారతదేశం చేపట్టిన చర్యల ను గురించి, ఐఎన్ఎ, సిడిఆర్ఐ, ఎల్ఐఎఫ్ఇ మరియు ఒఎన్ఒడబ్ల్యుఒజి ల వంటి కార్యక్రమాల ను గురించి ప్రధాన మంత్రి ప్రస్తావించారు.

నేతలు ప్రాంతీయ అంశాల ను గురించి మరియు అంతర్జాతీయ అంశాల ను గురించి వారి వారి ఆలోచనల ను ఈ సందర్భం లో పరస్పరం వెల్లడించుకొన్నారు.

బ్రైట్ స్టార్ -23 విన్యాసాల కోసం ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో ఐఎన్ఎస్ సుమేధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: బ్రైట్ స్టార్-23 విన్యాసాలలో పాలుపంచుకునేందుకు 06 సెప్టెంబర్ 2023న ఐఎన్ఎస్ సుమేధ ఈజిప్టులోని పోర్ట్ అలెగ్జాండ్రియాను చేరుకుంది. బహుళ జాతి త్రిదళాల సైనిక విన్యాసాల ఈ ఎడిషన్‌లో 34 దేశాలు పాల్గొననున్నాయి. మధ్య ప్రాచ్యం ఉత్తర ఆఫ్రికా ప్రాంతంలో జరుగనున్న అతిపెద్ద ఉమ్మడి సైనిక విన్యాసమిది.

బ్రైట్ స్టార్ 23 విన్యాసాలను రెండు దశలలో నిర్వహించనున్నారు. ఓడరేవు దశలో అంతర్ నౌక సందర్శనలు, వృత్తిపరమైన అభిప్రాయాలు ఇచ్చి పుచ్చుకోవడాలు, క్రీడలు, సముద్ర దశకు ప్రణాళిక, నిర్వహణపై చర్చల వంటి విస్తృత కార్యకలాపాలు ఉంటాయి. సముద్ర దశలో ప్రత్యక్ష ఆయుధాల కవాతు సహా క్రాస్ డెక్ ఫ్లయింగ్ ర(అంతర్ నౌకల నుంచి విమానాలు ఎగరడం), ఉపరితల వ్యతిరేక, వాయు వ్యతిరేక విన్యాసాల వంటి సంక్లిష్టమైన, అత్యంత తీవ్రమైన విన్యాసాలు ఉండనున్నాయి. భాగస్వామ్య దేశాల నుంచి సముద్ర భద్రతా ఆపరేషన్ల ఉత్తమ కార్యాచరణల నుంచి లబ్ది పొందడంతో పాటు పరస్పర చర్యలను మెరుగుపరచుకోవడానికి, ప్రదర్శించడానికి ఈ విన్యాసాలు అవకాశాన్ని కల్పిస్తాయి.

బ్రైట్ స్టార్ విన్యాసాలలో భారతీయ నావికాదళం పాలుపంచుకోవడం ఇదే తొలిసారి. ఇందులో స్నేహపూర్వక విదేశీ నావికాదళాలకు చెందిన నౌకలు కూడా పాలుపంచుకుంటున్నాయి. ఈ కసరత్తులు రెండు వారాల పాటు తీవ్రమైన కార్యకలాపాలు, శిక్షణతో సాగుతాయి. ఇందులో పాల్గొనే నౌకాదళాలు ఒక సమగ్ర శక్తిగా కలిసి పని చేయగల సామర్థ్యాన్ని పునరుద్ఘాటించడం, సహకార శిక్షణ, పరస్పర అవగాహన ద్వారా సముద్ర భద్రత, ప్రపంచ స్థిరత్వాన్ని పట్టి చూపాలన్న తమ ఉమ్మడి నిబద్ధతను పట్టి చూపాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

కమాండర్ ఎంని చందీప్ నేతృత్వంలోని సుమేధ, దేశీయంగా నిర్మించిన నావల్ ఆఫ్ షోర్ పాట్రోల్ వెస్సెల్స్‌లో (ఎన్ఒపివి - సముద్రతీర పహారా నౌక)లో మూడవది. ఇది సుదీర్ఘక్షమతను కలిగి ఉండటమే కాక అవసరమైన, తగిన ఆయుధాలను, సెన్సార్లను అమర్చి ఉండటంతో పాటుగా సమగ్ర హెలికాప్టర్‌ను ఎక్కించుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.

ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను పట్టి చూపే భారతీయ నౌకా నిర్మాణ పరిశ్రమ సామర్థ్యాలకు సాక్ష్యంగా విభిన్న కార్యాచరణ మిషన్ల కోసం వినియోగించగల అత్యంత శక్తివంతమైన వేదిక నిలుస్తుంది.

శ్రీవారిమెట్టు వద్ద కూడా భక్తులకు కర్రలు ఇస్తాం: భూమన

తిరుపతి, సెప్టెంబర్ 8: ఆలిపిరి వద్ద ఇస్తున్నట్టుగానే శ్రీవారి మెట్టు నడకమార్గంలో తిరుమల వెళ్లే భక్తులకు కూడా త్వరలో కర్రలను ఇస్తామని తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ధర్మకర్తల మండలి చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి అన్నారు. ఇక్కడికి సమీపంలోని శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయం వద్ద ఈనెల 11 వరకు జరిగే మహాశాంతి వరుణయాగంలో భాగంగా ఇవ్వాల (శుక్రవారం) ఆచార్య రుత్విక్ వరణం జరిగింది. టీటీడీ ఛైర్మన్, ఈవో ఏవి.ధర్మారెడ్డి కలిసి అర్చకులకు పసుపు వస్త్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా కరుణాకర రెడ్డి మాట్లాడుతూ.. దేవదేవుడైన శ్రీ వేంకటేశ్వర స్వామివారి దివ్యాశీస్సులతో దేశంలోనూ, రాష్ట్రంలోనూ సమృద్ధిగా వర్షాలు కురవాలని, ప్రజలందరికీ మంచి జరగాలనే సత్సంకల్పంతో శ్రీనివాస అష్టోత్తర శతకుండాత్మక మహాశాంతి వరుణయాగం తలపెట్టామని చెప్పారు.నెల క్రితం తిరుమల ధర్మగిరిలో నిర్వహించిన వరుణయాగం వల్ల వర్షాలు బాగా కురిశాయన్నారు. ఈ సంవత్సరంతో పాటు, వచ్చే సంవత్సరం కూడా తక్కువ వర్షపాతం నమోదవుతుందన్న వాతావరణ నిపుణుల సూచనల నేపథ్యంలో ప్రజల క్షేమం కోసం, వారికి సౌభాగ్యం కలగాలని కోరుకుంటూ టీటీడీ ఈ యాగాన్ని నిర్వహిస్తోందని వివరించారుతుందన్న వాతావరణ నిపుణుల సూచనల నేపథ్యంలో ప్రజల క్షేమం కోసం, వారికి సౌభాగ్యం కలగాలని కోరుకుంటూ టీటీడీ ఈ యాగాన్ని నిర్వహిస్తోందని వివరించారు

స్వచ్ఛత దిశగా గనుల మంత్రిత్వ శాఖ అడుగులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:'ప్రత్యేక ప్రచారం 2.0'లో భాగంగా, భారత గనుల మంత్రిత్వ శాఖ తన క్షేత్ర స్థాయి కార్యాలయాలతో కలిసి 2022 నవంబర్ నుంచి 2023 ఆగస్టు వరకు వివిధ కార్యకలాపాలు నిర్వహించింది. గనుల మంత్రిత్వ శాఖ తరపున, ఆ శాఖ కార్యదర్శి 2022 అక్టోబర్ 2న న్యూఢిల్లీలో ఈ ప్రచారాన్ని ప్రారంభించారు. 116 స్వచ్ఛత కార్యక్రమాలను అమలు చేయడానికి దేశవ్యాప్తంగా 84 క్షేత్ర స్థాయి కార్యాలయాలను మంత్రిత్వ శాఖ గుర్తించింది.

ప్రత్యేక ప్రచారంలో మంత్రిత్వ శాఖ నిర్దేశించిన లక్ష్యం "ప్రకృతికి తిరిగి ఇవ్వడం". ఇందుకోసం వర్షపు నీటి సంరక్షణ, సేంద్రియ ఎరువుల తయారీ, సరస్సులు/చెరువులను శుభ్రం చేయడం, వ్యర్థాలను పర్యావరణహిత పద్ధతుల్లో నిర్వహించడం చేపట్టారు. ఈ కార్యాచరణల్లో భాగంగా, గనుల మంత్రిత్వ శాఖ కార్యాలయాల భవనాల్లో వర్షపు నీటి నిల్వ చేసే నిర్మాణాలు ఏర్పాటు చేశారు. జీవ ఎరువుల తయారీ ప్రాజెక్టుల కోసం స్థలాలను గుర్తించారు.

కేంద్ర మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి, ప్రత్యేక కార్యక్రమం కింద చేపట్టిన పనులపై సమీక్షించారు. గనుల మంత్రిత్వ శాఖ డిపార్ట్‌మెంటల్ క్యాంటీన్‌లో వ్యర్థాలను వేరే చేసేందుకు అమలు చేస్తున్న పద్ధతిని అన్ని చోట్ల ఆచరించాలని సూచించారు. వ్యర్థాలను వేరు చేసి సేంద్రియ ఎరువు తయారీకి ఉపయోగించే కేంద్రాలకు పంపేలా, శాస్త్రి భవన్‌లోని అన్ని డిపార్ట్‌మెంటల్ క్యాంటీన్‌లకు ఇదే విధమైన మార్గదర్శకాలను జారీ చేయాలని విద్యా మంత్రిత్వ శాఖ, నోడల్ మంత్రిత్వ శాఖను జోషి అభ్యర్థించారు.

హైదరాబాద్ జీఎస్ఐటీఐ కూడా, తన హాస్టల్ క్యాంటీన్‌లో వ్యర్థాల విభజనను ప్రారంభించింది, వాటిని సేంద్రియ ఎరువుల తయారీకి ఉపయోగిస్తోంది. కార్యాలయ హైదరాబాద్‌లోని జీఎస్ఐటీఐలో సేంద్రియ ఎరువుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అలాగే, నిరుపయోగంగా ఉన్న స్థలాన్ని ఉద్యోగులు/ప్రజల కోసం ఓపెన్ ఎయిర్ జిమ్‌గా మార్చారు.

ప్రత్యేక ప్రచారం 2.0లో భాగంగా, 2022 నవంబర్ నుంచి 2023 ఆగస్టు వరకు దాదాపు 2,743 ఫైళ్లను గనుల మంత్రిత్వ శాఖ తొలగించింది. నిరుపయోగంగా ఉన్న మొత్తం 34,549 చదరపు అడుగుల స్థలాన్ని బాగు చేసింది. వ్యర్థాల అమ్మకం ద్వారా రూ. 17,21,30,148 ఆదాయాన్ని ఆర్జించింది. ఆహ్లాదకరమైన పని వాతావరణాన్ని సృష్టించేందుకు కార్యాలయాల ప్రాంతాలను ఆధునికీకరించారు. గనుల మంత్రిత్వ శాఖ నడవాలను చిత్రాలతో అలంకరించారు. ఖాళీ స్థలాలను అందంగా మార్చడానికి పూలమొక్కల కుండీలు ఏర్పాటు చేశారు. కార్యాలయ స్థలాన్ని పరిశీలించి నివేదికలు సమర్పించేందుకు డైరెక్టర్ స్థాయి అధికారులకు విధులు కేటాయించారు. గనుల మంత్రిత్వ శాఖలోని అన్ని సంస్థలు, పీఎస్‌యూల్లో ఇవే పద్ధతులు పాటించారు. ఈ చొరవ ఫలితంగా కార్యాలయాల ప్రాంగణంలో స్వచ్ఛత నెలకొంది. దీనిని ఇక్కడితో ఆపేయకుండా, 'ప్రత్యేక ప్రచారం 2.0' కింద శాశ్వత కార్యక్రమాలను చేపట్టారు.

హిందుస్తాన్ టర్బో ట్రైనర్ హెచ్‌టీటీ-40ని నడిపిన వైమానిక దళ ఉపాధిపతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:వైమానిక దళ ఉపాధిపతి, ఎయిర్ మార్షల్ అరుతోష్ దీక్షిత్ ఈ రోజు బెంగుళూరులో 'హిందుస్థాన్ టర్బో ట్రైనర్ ఎయిర్‌క్రాఫ్ట్-40'ని (హెచ్‌టీటీ-40) నడిపారు. ఇది, ప్రాథమిక స్థాయి శిక్షణ విమానం. హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌కు (హెచ్ఏఎల్) చెందిన 'ఎయిర్‌క్రాఫ్ట్ రీసెర్చ్ ఉ డిజైన్ సెంటర్' స్వదేశీ పరిజ్ఞానంతో ఈ విమానాన్ని రూపొందించింది. భారత సాయుధ దళాల శిక్షణ అవసరాలకు అనుగుణంగా తయారు చేసింది.

హెచ్‌టీటీ-40 పూర్తిగా ఏరోబాటిక్ విమానం. నాలుగు రెక్కలు ఉన్న ఇంజిన్‌తో పనిచేస్తుంది. అత్యాధునిక గ్లాస్ కాక్‌పిట్, ఆధునిక పరికరాలు, జీరో-జీరో ఎజెక్షన్ సీటు సహా సరికొత్త భద్రత విధానాలను ఇందులో ఏర్పాటు చేశారు. ఈ విమానం గరిష్ట వేగం గంటకు 450 కిలోమీటర్లు, గరిష్టంగా ఆరు కిలోమీటర్ల ఎత్తుకు ఎగరగలదు. హెచ్‌టీటీ-40 మొదటిసారిగా 2016 మే 31న ఎగిరింది. 2022 జూన్ 06న వ్యవస్థల స్థాయి అనుమతి సాధించింది. పూర్తి విమానానికి అనుమతుల ప్రక్రియ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఉంది.

భారత వైమానిక దళం, 70 విమానాల కోసం హెచ్ఏఎల్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకుంది. విమానాల సరఫరా 15 సెప్టెంబర్ 2025న ప్రారంభమై 15 మార్చి 2030 వరకు కొనసాగుతుంది. భారత సాయుధ దళాలకు చెందిన పైలట్‌ల శిక్షణలో నాణ్యతను హెచ్‌టీటీ-40 మెరుగుపరుస్తుంది. వైమానిక శిక్షణకు అనుబంధంగా ఈ విమానం కోసం పూర్తి యాంత్రిక సిమ్యులేటర్ కూడా ఉంది. దీని ద్వారా, పైలట్‌లు ఆకాశంలోకి వెళ్లకుండా నేలపైనే విభిన్న గగనతల పరిస్థితులను సృష్టించుకుని శిక్షణ పొందవచ్చు.ప్రభుత్వ దార్శనికత అయిన 'ఆత్మనిర్భర్ భారత్'కు అనుగుణంగా, భారత దేశ రక్షణ ఉ విమానయాన రంగాల్లో మరింత స్వావలంబన దిశగా పడిన మరో అడుగుగా హెచ్‌టీటీ-40 నిలుస్తుంది.

రైలుపట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

అమరావతి, సెప్టెంబర్ 8:నంద్యాల పట్టణంలోని నూనెపల్లె రైల్వే పాత గేటు వద్ద రైలు పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారిస్తున్నారు. అయితే ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడా ? లేదా ప్రమాదవశాత్తు జరిగినదా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మంత్రిపువ్వాడకు శుభాకాంక్షలు తెలిపిన చింతనిప్పు కృష్ణచైతన్య

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): రాష్ట్ర రవాణాశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నాలుగేళ్ళ సుపరిపాలన పూర్తిచేసుకున్న శుభ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారిని వీడియోస్ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మంత్రిగా పువ్వాడ అజయ్ కుమార్ జిల్లా అభివృద్ధిపై చెరిగిపోని ముద్ర వేసుకున్నారని,ఖమ్మంకు నిధుల వరద పారిస్తున్నారు అని అన్నారు. రానున్న రోజుల్లో మంత్రి అజయ్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ జైత్రయాత్ర కొనసాగుతోంది అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ పాల్గొన్నారు.

ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు అవలంబిస్తున్న వివిధ మోసపూరిత చీకటి నమూనాల నివారణ మరియు నియంత్రణ కోసం ముసాయిదా మార్గదర్శకాలపై ప్రజల అభిప్రాయాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల విభాగం, చీకటి నమూనాల నివారణ మరియు నియంత్రణ కోసం డ్రాఫ్ట్ మార్గదర్శకాలపై ప్రజల అభిప్రాయాలను కోరింది.

ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, న్యాయ సంస్థలు, ప్రభుత్వం మరియు స్వచ్ఛంద వినియోగదారుల సంస్థలతో సహా వాటాదారులతో వివరణాత్మక చర్చల తర్వాత చీకటి నమూనాల నివారణ మరియు నియంత్రణ కోసం డ్రాఫ్ట్ మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి.

డిపార్ట్‌మెంట్ ఆఫ్ కన్స్యూమర్ అఫైర్స్ 13 జూన్ 2023న "చీకటి ధోరణులు"పై వాటాదారులతో సంప్రదింపులను నిర్వహించింది, దీనికి అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, వివిధ ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌లు, ఎన్ ఎల్ యూలు, న్యాయ సంస్థలు మొదలైనవి హాజరయ్యాయి. సమావేశంలో, చీకటి ధోరణులు ఆందోళన కలిగిస్తున్నాయని వాటిని చురుగ్గా ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని ఏకాభిప్రాయం వచ్చింది.

ఆ తర్వాత 28.06.2023 న వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి ఈ-కామర్స్ కంపెనీలు, పరిశ్రమ సంఘాలు మరియు వాటాదారుల సంప్రదింపులలో పాల్గొనేవారికి లేఖను పంపారు. తమ ప్లాట్‌ఫారమ్ యొక్క ఆన్‌లైన్ ఇంటర్‌ఫేస్‌లో వినియోగదారు ఎంపికను మోసగించే ఏదైనా డిజైన్ లేదా నమూనాను చేర్చకుండా ఉండమని అభ్యర్థించారు. వినియోగదారు ఎంపికను మోసగించే లేదా మార్చే డిజైన్ లేదా నమూనాలు చీకటి నమూనాల వర్గంలోకి వస్తాయి. వినియోగదారుల రక్షణ చట్టం, 2019లోని సెక్షన్ 2(9) ప్రకారం వినియోగదారుల ఎంపికను మార్చేందుకు మరియు 'వినియోగదారుల హక్కుల'ను ఉల్లంఘించడానికి వారి ఆన్‌లైన్ ఇంటర్‌ఫేస్‌లో చీకటి నమూనాలను చేర్చడం ద్వారా ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు 'అన్యాయమైన వాణిజ్య పద్ధతుల'లో పాల్గొనవద్దని గట్టిగా సూచించింది.

తదనంతరం పరిశ్రమ సంఘాలు, ఏ ఎస్ సి ఐ, ఎన్ ఎల్ యూ లు, వీ సీ ఓ లు మరియు గూగుల్, ఫ్లిప్కార్ట్, ఆర్ ఐ ఎల్, అమెజాన్, గో ఎం ఎం టీ, స్విగ్గీ, జోమాటో, ఓలా, టాటా క్లిక్, ఫేస్ బుక్, మేట, షిప్రాకెట్ వంటి ఇ-కామర్స్ ప్లాట్‌ఫారమ్‌ల ప్రతినిధులతో కూడిన టాస్క్ ఫోర్స్ ఏర్పడింది. టాస్క్ ఫోర్స్ సభ్యులతో 5 సమావేశాలు నిర్వహించారు, ఇందులో టాస్క్ ఫోర్స్ సభ్యులందరి నుండి డ్రాఫ్ట్ పాలసీకి సంబంధించిన ఇన్‌పుట్‌లు తీసుకున్నారు.

వినియోగదారుల వ్యవహారాల శాఖకు టాస్క్ ఫోర్స్ సమర్పించిన చర్చలు మరియు ముసాయిదా మార్గదర్శకాల ఆధారంగా, చీకటి నమూనాల నివారణ మరియు నియంత్రణ కోసం ప్రస్తుత ముసాయిదా మార్గదర్శకాలు రూపొందించబడ్డాయి అవే ఇప్పుడు ప్రజల సంప్రదింపుల కోసం ఉంచబడ్డాయి. వినియోగదారుల రక్షణ చట్టం 2019లోని సెక్షన్ 18 (2) (ఎల్) ప్రకారం ప్రతిపాదిత మార్గదర్శకాలు జారీ చేయబడతాయి.

డ్రాఫ్ట్ మార్గదర్శకాలు ఏదైనా ప్లాట్‌ఫారమ్‌లో యూ ఐ/ యూ ఎక్స్ (యూజర్ ఇంటర్‌ఫేస్/యూజర్ అనుభవం) ఇంటరాక్షన్‌లను ఉపయోగించి వినియోగదారులను తప్పుదారి పట్టించడానికి లేదా మోసగించడానికిఏవైనా పద్ధతులు లేదా మోసపూరిత డిజైన్ లను వినియోగదారు స్వయంప్రతిపత్తి, నిర్ణయం తీసుకోవడం లేదా ఎంపికను అణచివేయడం లేదా బలహీనపరచడం ద్వారా; తప్పుదోవ పట్టించే ప్రకటనలు లేదా అన్యాయమైన వాణిజ్య అభ్యాసం లేదా వినియోగదారు హక్కుల ఉల్లంఘనలను చీకటి నమూనాలు గా నిర్వచించాయి. మార్గదర్శకాల ప్రకారం, క్రింది చీకటి నమూనాలు పేర్కొనబడ్డాయి:

"తప్పుడు అత్యవసరఆవశ్యకత" అంటే తక్షణం కొనుగోలు చేయడానికి లేదా కొనుగోలుకు దారితీసే తక్షణ చర్యను తీసుకునేలా వినియోగదారుని తప్పుదారి పట్టించడానికి అత్యవసర లేదా కొరత యొక్క భావాన్ని తప్పుగా చెప్పడం లేదా సూచించడం.

బాస్కెట్ స్నీకింగ్'' అంటే ప్లాట్‌ఫారమ్ నుండి చెక్‌అవుట్ సమయంలో వినియోగదారు అనుమతి లేకుండా ఉత్పత్తులు, సేవలు, దాతృత్వానికి చెల్లింపులు/విరాళం వంటి అదనపు వస్తువులను చేర్చడం, అంటే వినియోగదారు చెల్లించాల్సిన మొత్తం అంటే వినియోగదారు ఎంచుకున్న ఉత్పత్తి(లు) మరియు/లేదా సేవ(ల) కోసం చెల్లించాల్సిన మొత్తం కంటే ఎక్కువగా ఉంటుంది.

"అవమాన నిర్ధారణ" అంటే ఒక పదబంధం, వీడియో, ఆడియో లేదా మరేదైనా ఇతర మార్గాలను ఉపయోగించడం, తద్వారా వినియోగదారు మనస్సులో భయం లేదా అవమానం లేదా అపహాస్యం లేదా అపరాధ భావాన్ని సృష్టించడానికి వినియోగదారుని ఒక నిర్దిష్ట మార్గంలో చర్య తీసుకునేలా చేస్తుంది. వినియోగదారు ప్లాట్‌ఫారమ్ నుండి ఉత్పత్తి లేదా సేవను కొనుగోలు చేయడం లేదా సేవ యొక్క సభ్యత్వాన్ని కొనసాగించేలా చేస్తుంది.

"బలవంతపు చర్య" అంటే ఒక సంబంధం లేని సేవకు వినియోగదారు సబ్‌స్క్రయిబ్ లేదా సైన్ అప్ చేయడానికి వినియోగదారుని బలవంతం చేయడం. లేదా అసలు ఉద్దేశించిన ఉత్పత్తి/సేవను కొనుగోలు చేయడానికి లేదా సబ్‌స్క్రయిబ్ చేయడానికి వినియోగదారు ఏదైనా అదనపు వస్తువు(ల)ను కొనుగోలు చేయవలసి ఉంటుంది.

"సభ్యత్వ ఎర" అంటే సభ్యత్వాన్ని రద్దు ను అసాధ్యం చేయడం లేదా సభ్యత్వాన్ని రద్దు ను ఇతర పద్ధతులతో సంక్లిష్టమైన మరియు సుదీర్ఘమైన ప్రక్రియ గా చేయడం

"ఇంటర్‌ఫేస్ జోక్యం" అంటే (ఏ) నిర్దిష్ట సమాచారాన్ని హైలైట్ చేస్తూ వినియోగదారు ఇంటర్‌ఫేస్‌ను మార్చే డిజైన్ (బి) తను కోరుకున్న చర్య తీసుకోకుండా వినియోగదారుని తప్పుదారి పట్టించడం కోసం సంబంధిత సమాచారాన్ని అస్పష్టం చేయడం

"ఎర మరియు స్విచ్" అంటే వినియోగదారు చర్య ఆధారంగా నిర్దిష్ట ఫలితాన్ని ప్రకటించడం కాకుండా మోసపూరితంగా ప్రత్యామ్నాయ ఫలితాన్ని అందించడం.

"డ్రిప్ ఫ్రైసింగ్" అంటే ధరలను ముందస్తుగా బహిర్గతం చేయకుండా లేదా వినియోగదారుకు రహస్యంగా బహిర్గతమయ్యే ఒక వ్యూహం; మరియు/లేదా అలాంటి ఇతర పద్ధతులు

"ముసుగు ప్రకటన" అంటే వినియోగదారు రూపొందించిన కంటెంట్ లేదా కొత్త కథనాలు లేదా తప్పుడు ప్రకటనలు వంటి ఇతర రకాల కంటెంట్‌గా ప్రకటనలను మారువేషంలోముసుగు చేయడం.

నగ్గింగ్"అంటే వినియోగదారులు ఉద్దేశించిన వస్తువులు లేదా సేవల యొక్క కొనుగోలుతో సంబంధం లేని, అత్యధిక అభ్యర్థనలు, సమాచారం, ఎంపికలు లేదా అంతరాయాల ద్వారా ఒత్తిడిని ఎదుర్కొనే చీకటి నమూనా అని అర్థం; ఇది ఉద్దేశించిన లావాదేవీకి అంతరాయం కలిగిస్తుంది.

విక్రేతలు మరియు ప్రకటనదారులతో సహా అన్ని వ్యక్తులు మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లకు ఈ మార్గదర్శకాలు వర్తిస్తాయి. డ్రాఫ్ట్ మార్గదర్శకాల ప్రకారం, మరింత స్పష్టత తీసుకురావడానికి నిర్దిష్ట నిర్దేశిత చీకటి నమూనాలు నిర్వచించబడ్డాయి మరియు ఉదాహరణలతో వివరించబడ్డాయి. తరచుగా మోసపూరిత లేదా తప్పుదారి పట్టించే పద్ధతులు లేదా మానిప్యులేట్ చేసిన వినియోగదారు ఇంటర్‌ఫేస్‌లు/వెబ్ డిజైన్‌లను ఉపయోగించడం ద్వారా వినియోగదారు ఎంపికలను తారుమారు చేసే లేదా మార్చే విధానాలను గుర్తించడం మరియు నియంత్రించడం మార్గదర్శకాల లక్ష్యం. అందువల్ల, ప్రతిపాదిత మార్గదర్శకాలు వినియోగదారుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే అటువంటి పద్ధతులను పర్యవేక్షించడానికి ప్రయత్నిస్తాయి. ముఖ్యంగా పెరుగుతున్న విస్తరిస్తున్న మరియు చొచ్చుకుపోయే డిజిటల్ అవరణం లో డిపార్ట్‌మెంట్ వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి మరియు సరసమైన మరియు పారదర్శకమైన మార్కెట్‌ప్లేస్‌ను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉంది. ప్రతిపాదిత మార్గదర్శకాలు పరిశ్రమను మరింత బలోపేతం చేస్తాయి మరియు వినియోగదారుల ప్రయోజనాలను పరిరక్షిస్తాయి. కొత్త మార్గదర్శకాలపై మరింత సమాచారం ఈ దిగువ లింక్ ద్వారా పొందండి.

తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను తనిఖీ చేసిన కలెక్టర్

నల్గొండ, సెప్టెంబర్ 8: యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటర్ నమోదును పరిశీలించారు. ధరణి ఎలా పనిచేస్తుందని, పెండింగ్ సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తహశీల్దార్ రాంప్రసాద్ ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. ఆ సమయంలో ఎంపీడీవో మనోహర్ రెడ్డి సెలవులో ఉండగా, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు భువనగిరిలో ఆడిట్ లో ఉన్నట్లు సిబ్బంది తెలిపారు.

మండల పంచాయతీ అధికారి ముషిపట్లలో ఉన్నారని తెలుసుకొని కలెక్టర్ ముషిపట్ల గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీకి చెందిన డంపింగ్ యార్డ్ లో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్నారా లేదా అని పంచాయతీ కార్యదర్శి క్రాంతిని అడిగి తెలుసుకున్నారు. ఎరువు తయారు చేస్తున్నారని, కొంత చెట్లకు వేస్తున్నారని, మినహా అమ్ముతున్నారని పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ కి సమాధానమిచ్చారు. డంపింగ్ యార్డ్ ను, సేంద్రియ ఎరువును సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట తహసిల్దార్ డి రాంప్రసాద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రణయ్ కుమార్, మండల పంచాయతీ అధికారి రవుఫ్ అలీ, పంచాయతీ కార్యదర్శి క్రాంతి తదితరులున్నారు.

రాష్ట్రంలో ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడుతోంది.. సత్యవతి రాథోడ్

వరంగల్, సెప్టెంబర్ 8:ఆధ్యాత్మిక చింతన కలిగిన సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్థానిక సంప్రదాయలకు, ఆలయాలకు, పండుగలకు ప్రాధాన్యం కల్పించడంతో రాష్ట్రంలో ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడుతోందని రాష్ట్ర గిరిజన, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రక్కన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డి సహకారంతో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ వేడుకకు శుక్రవారం వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆస్థాన పండితులు ఎన్ వి మోహన రంగాచార్యుల పండిత బృంద వేద మంత్రోచ్చరణల నడుమ స్వామి వారికి ప్రాణప్రతిష్ట చేశారు.

ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ? దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రణాళికాబద్ధంగా ఆలయాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ యాదగిరిగుట్ట క్షేత్రాన్ని రూ.1,200 కోట్లతో పునర్నిర్మించారని, వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధికి రూ.70 కోట్లు ఖర్చు చేశారన్నారు. కొండగట్టు అంజన్న ఆలయ అభివృద్ధికి రూ.500కోట్లు ప్రకటించారని తెలిపారు. రూ.50 కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, రూ.100 కోట్లతో ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రం, రూ.25 కోట్లతో కాళేశ్వర ముక్తేశ్వరస్వామి ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన్నారు. రాష్ట్రంలోని ఆలయాలకు సీఎం కేసీఆర్ పునర్జీవం పోశారనీ కొనియాడారు.

రాష్ట్రవ్యాప్తంగా 3,645 ఆలయాలకు ధూప దీప నైవేద్య పథకం వర్తింపజేయగా, కొత్తగా 2,796 దేవాలయాలను చేర్చారన్నారు. ఈ పథకం ద్వారా అర్చకుల వేతనాలను 6వేల నుంచి 10 వేలకు పెంచుకున్నామన్నారు. హిందువులు అని చెప్పుకునే వారు, వారు చేసే పనులకు సంబంధం లేదన్నారు. సీఎం కేసీఆర్ అడుగుజాడల్లో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నడుస్తున్నారు కాబట్టే ఈరోజు ఇంత ఖర్చుపెట్టి గొప్ప ఆలయాన్ని నిర్మించారన్నారు. సర్వాంగ సుందరంగా వెంకటేశ్వర స్వామి వారు దర్శనమిచ్చారని ఈ కార్యక్రమంలో పాల్గొని, స్వామిని దర్శించుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ వైర్మన్ డాక్టర్ కే.వాసుదేవ రెడ్డి, ఇతర అధికారులు, ప్రతినిధులు, నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడిన వారికి చెందిన 1.8 బిలియన్ యుఎస్ డాలర్ల విలువైన ఆస్తులు స్వాధీనం.. కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీసుకు వచ్చిన ఎకనమిక్ అఫెండర్స్ యాక్ట్ కింద నాలుగు సంవత్సరాల కాలంలో ఆర్థిక నేరాలకు పాల్పడిన వారికి చెందిన 1.8 బిలియన్ యుఎస్ డాలర్ల విలువైన ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ప్రివెన్షన్ ఆఫ్ మనీ మనీ లాండరింగ్ యాక్ట్ (పీఎంఎల్ఏ) కింద 2014 నుంచి ఇంతవరకు 12 బిలియన్ యూఎస్ డాలర్లకు మించి విలువ చేసే నేరస్థుల ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసుకుంది. ఈ వివరాలను కేంద్ర శాస్త్ర సాంకేతిక, ప్రధాన మంత్రి కార్యాలయంలో సహాయ మంత్రి, సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ, అణు శక్తి శాఖ, అంతరిక్ష శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర బాధ్యత) డాక్టర్ జితేంద్ర సింగ్ వెల్లడించారు. సీబీఐ ప్రధాన కార్యాలయంలో విధి నిర్వహణలో ప్రతిభ చూపిన సీబీఐ అధికారులకు భారతీయ పోలీసు పతకాలు ప్రదానం చేసిన తర్వాత మొట్టమొదటిసారిగా ఏర్పాటైన "అంతర్జాతీయ పోలీసు సహకార దినోత్సవం'' ప్రారంభ కార్యక్రమంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగించారు.

2022 అక్టోబర్‌లో భారతదేశం 90వ ఇంటర్‌పోల్ జనరల్ అసెంబ్లీకి ఆతిథ్యం ఇచ్చిన తర్వాత ఇటీవలి సంవత్సరాలలో నేరస్థులు, పరారీలో ఉన్న వ్యక్తులను అప్పగించడం ఎక్కువ అయ్యింది అని మంత్రి చెప్పారు.

ఈ ఏడాది ఇప్పటివరకు 19 మంది నేరస్థులు/పరారీలో ఉన్నవారిని విదేశాలు భారతదేశానికి అప్పగించాయని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. గతంలో ఈ సంఖ్య సగటున 10 వరకు ఉందని అన్నారు. 2022 లో 27 మంది, 2021లో 18 మందిని భారతదేశానికి తిరిగి పంపారన్నారు.

2022 అక్టోబర్ నెలలో ప్రధాన మంత్రి ప్రారంభించిన 90వ ఇంటర్ పోల్ సమావేశాలు జరిగాయని మంత్రి తెలిపారు. సమావేశాల సందర్భంగా ఆర్థిక నేరగాళ్ల అప్పగింతపై భారతదేశం, ఇతర దేశాల మధ్య సహకారం పెరిగిందన్నారు. సహకార పోలీసింగ్ ఫలితంగా నేరస్థులు/ పరారీలో ఉన్నవారిని విదేశాలు పెద్ద సంఖ్యలో భారతదేశానికి అప్పగిస్తున్నాయని డాక్టర్ జితేంద్ర సింగ్ వివరించారు.

2018లో ఆర్థిక నేరగాళ్ల చట్టం అమలులోకి వచ్చిందని తెలిపిన డాక్టర్ జితేంద్ర సింగ్ ఆర్థిక నేరగాళ్లపై మోదీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోందని, ఆర్థిక నేరగాళ్లు, పారిపోయిన వ్యక్తులు, మనీలాండరర్ల నుంచి భారీ ఆస్తులను రికవరీ చేయడం, అటాచ్‌మెంట్ చేయడం లాంటి కఠిన చర్యలు అమలు చేస్తోందని మంత్రి వివరించారు.

రేపు ఢిల్లీలో జీ- 20 సదస్సు జరుగుతున్న నేపథ్యంలో "అంతర్జాతీయ పోలీసు సహకార దినోత్సవం"కు భారతదేశం ఆతిథ్యం ఇచ్చిందని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. ఇప్పటికే సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ గురుగ్రామ్, రిషికేశ్, కోల్‌కతాలో అవినీతి నిరోధక వర్కింగ్ గ్రూప్ సమావేశాలను నిర్వహించిందన్నారు. సమావేశాల్లో అంతర్జాతీయ సహకారంపై కార్యాచరణ ప్రణాళిక రూపొందిందని అన్నారు. సమాచార భాగస్వామ్యం ద్వారా చట్ట అమలు సహకారం, ఆస్తుల పునరుద్ధరణ యంత్రాంగాలను బలోపేతం చేయడం, అవినీతి నిరోధక అధికారుల సమగ్రత, ప్రభావాన్నిఎక్కువ చేసే అంశాలపై కలిసి పనిచేయాలని నిర్ణయించామని ఆయన వివరించారు.

2018లో జరిగిన జీ -20 సదస్సులో పరారీలో ఉన్న ఆర్థిక నేరగాళ్లపై చర్యలు, ఆస్తుల రికవరీ కోసం 9 పాయింట్ల ఎజెండాను ప్రధాని మోదీ సమర్పించిన అంశాన్ని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు. ఈ ప్రతిపాదనలకు అనుగుణంగా వర్కింగ్ గ్రూప్ నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడం పట్ల శ్రీ నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేసారని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు.

2022 డిసెంబర్ 16న జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023 నుంచి సెప్టెంబర్ 7వ తేదీని అంతర్జాతీయ పోలీసు సహకార దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు. ఈ తీర్మానం అంతర్జాతీయ నేరాలను నిరోధించడం, ఎదుర్కోవడం, ప్రత్యేకించి అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాదాన్ని నిరోధించడం,ఎదుర్కోవడం వంటి వివిధ రంగాలలో అంతర్జాతీయ, ప్రాంతీయ, ఉప-ప్రాంతీయ స్థాయిలలో సహకారం అవసరాన్ని గుర్తు చేసింది అని ఆయన అన్నారు. సెప్టెంబర్ వార్షిక ఆచారం కోసం ఎంచుకున్న తేదీ, తేదీతో సమానంగా ఉంటుంది. ఇంటర్‌పోల్ ముందున్న ఇంటర్నేషనల్ క్రిమినల్ పోలీస్ కమిషన్ (ఎఐఖఐ) 1923 సెప్టెంబర్ 7వ తేదీన ప్రారంభమైంది. దీనిని దృష్టిలో వుంచుకొని 7వ తేదీని అంతర్జాతీయ పోలీసు సహకార దినోత్సవంగా నిర్వహించాలని నిర్ణయించారు.

పోలీసింగ్‌లో మహిళలకు ఉన్న ప్రాముఖ్యతను గుర్తించడం అనేది ప్రారంభ అంతర్జాతీయ పోలీసు సహకార దినోత్సవం యొక్క ప్రత్యేక ఇతివృత్తం అని నిర్వాహకులు మంత్రికి తెలియజేశారు. 2023లో ఇంటర్‌పోల్ తన శతాబ్ది ఉత్సవాలు జరుపుకుంటుంది ఇంటర్‌పోల్ లో 195 దేశాలు సభ్యత్వం పొందాయి. ప్రపంచంలోనే అతిపెద్ద పోలీసు సంస్థగా ఇంటర్‌పోల్ గుర్తింపు పొందింది.

1941 నుంచి ప్రత్యేక పోలీసు సంస్థగా ఏర్పాటైన సీబీఐ తొలుత యుద్ధం, సరఫరా విభాగానికి సంబంధించిన లావాదేవీలలో లంచం, అవినీతి కేసులు పరిశోధించేదని డాక్టర్ జితేంద్ర సింగ్ తెలిపారు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ 1963లో భారతదేశంలో పూర్తి స్థాయి అవినీతి నిరోధక సంస్థగా పని చేయడం ప్రారంభించింది.

2023 సీబీఐ డైమండ్ జూబ్లీ ఇయర్ అని మరియు దాని 60 సంవత్సరాల కాలంలో సీబీఐ భారతదేశ ప్రధాన దర్యాప్తు, అవినీతి నిరోధక ఏజెన్సీగా ఉద్భవించిందని డాక్టర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. లంచం,అవినీతి కేసుల దర్యాప్తును నిర్వహించగల సామర్థ్యం గల సంస్థగా అంతర్గతంగా అభివృద్ధి చెందిందని మంత్రి అన్నారు. రాష్ట్రాలు, రాజ్యాంగ న్యాయస్థానాలు అప్పగించిన సంచలనాత్మక, సంక్లిష్టమైన కేసులు, ఆర్థిక నేరాలు , బ్యాంకింగ్ మోసాలు కేసులను పరిపూర్ణ వృత్తి నైపుణ్యం, సమగ్రతతో నిర్వహించిన సీబీఐ కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థ, శాసనసభ, ప్రజల విశ్వాసాన్ని పొందింది.

డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ' ఏ సంస్థకు అయినా ప్రజల విశ్వాసాన్ని పొందడం అంతిమ పరీక్షగా ఉంటుంది.సీబీఐ ప్రజల విశ్వాసాన్ని పొందడమే కాకుండా, వేగంగా మారుతున్న సామాజిక-ఆర్థిక సాంకేతిక పరిసరాలకు అనుగుణంగా పని తీరు మెరుగు పరుచుకుని ప్రత్యేక గుర్తింపు పొందింది.' అని అన్నారు. . ఆన్‌లైన్ పిల్లలపై జరుగుతున్న లైంగిక వేధింపులు, డోపిడీ, మానవుల అక్రమ రవాణా, డ్రగ్స్, వన్యప్రాణులు, సాంస్కృతిక ఆస్తులు, డిజిటల్ స్పేస్‌లో నేరాలకు సంబంధించిన పరిశోధనలను నిర్వహించడానికి సంస్థ పరిశోధనా విభాగాలు ఏర్పాటు చేసిందన్నారు.

"నేరాన్ని ఎదుర్కోవడంలో ప్రాథమిక సూత్రాలు ఎప్పటికీ మారవు. బలమైన అంతర్జాతీయ పోలీసు సహకారం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోలీసుల మధ్య సహకారం పెంపొందిస్తుంది. 21వ శతాబ్దంలో నేరాలు, భద్రతా సవాళ్లతో పోరాడే సవాళ్లను ఎదుర్కొన్నప్పుడు ఇది మార్గదర్శక సూత్రం కావాలి" అని మంత్రి అన్నారు.

అనంతరం డాక్టర్ జితేంద్ర సింగ్ సీబీఐ అధికారులకు పోలీసు పతకాలు అందజేసి అవార్డు గ్రహీతలు, వారి కుటుంబ సభ్యులను అభినందించారు. సీబీఐకి, అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళల జీవితాలు మార్చేందుకే మహాశక్తి పథకం.. చంద్రబాబు

అమరావతి, సెప్టెంబర్ 8:మహిళల జీవితాలు మార్చేందుకే మహాశక్తి పథకం రూపొందిచామని అధికారంలోకి రాగానే అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఉమ్మడి కర్నూలు జిల్లా బనగానపల్లెలో మహిళా ప్రజావేదిక కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు మహిళలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ? మహిళా ప్రజావేదిక కార్యక్రమానికి విచ్చేసిన నా ఆడపడుచులందరికీ స్వాగతం.. సుస్వాగతం. మీతో కలిసి మీ అభిప్రాయాలు, ఆలోచనలు పంచుకోవడం ఆనందించాల్సిన విషయమన్నారు. గతంలో ద్వాక్రా సంఘాల ఏర్పాటుకు ముందు ఇలానే ఆడబిడ్డలతో సమావేశమయ్యాను. ఇప్పుడు మీకోసమే 'మహాశక్తి' కార్యక్రమం తీసుకొచ్చానన్నారు. దానిలో భాగంగా చరిత్రలో గతంలో ఏంచేశామో ఆలోచిస్తేనే భవిష్యత్ లో ఎలా ముందుకెళ్లాలో తెలుస్తుందన్నారు. ఆడబిడ్డలు అన్నిరంగాల్లో మగవారితో సమానంగా రాణించాలని ఎన్టీఆర్ ఆలోచించారన్నారు. మహిళలకు ఆస్తిలో సమానహక్కు కల్పించారన్నారు. వారి ఉన్నత విద్యకోసం మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారన్నారు.

రాజకీయాల్లో కూడా వారిని ప్రోత్సహించి, స్థానిక సంస్థల్లో వారికోసం 9శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టారన్నారు. ఆ మహానుభావుడు తీసుకొచ్చిన 9శాతం రిజర్వేషన్లను తాను 33 శాతానికి పెంచానన్నారు. చట్టసభల్లో కూడా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనేది నా కోరిక.. డిమాండ్ అన్నారు. దానికోసం తాను ఎప్పుడూ ఆడబిడ్డలకు అండగానే ఉంటా.. అవసరమైతే పోరాడతానన్నారు. ఒకప్పుడు గ్రామాల్లో పాఠశాలలు లేకపోతే, ఆడపిల్లల ఇబ్బంది గమనించి, ప్రాథమిక విద్యకోసం ప్రతి కిలోమీటర్ కు ఒక ఎలిమెంటరీ స్కూల్, మూడు కిలోమీటర్లకు ఒక అప్పర్ ప్రైమరీ స్కూల్, 5 కిలోమీటర్లకు ఒక హైస్కూల్, మండలానికి ఒక జూనియర్ కాలేజీ, రెవెన్యూ డివిజన్ కు ఒక ఇజనీరింగ్ కాలేజీ, జిల్లాకొక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయించానన్నారు. దానివెనకున్న ముఖ్యఉద్దేశం స్త్రీవిద్యే. 30సంవత్సరాల కంటే ముందే ఆడబిడ్డల చదువుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, వారి తెలివితేటలతో ఒనగూరే ఫలితాలను గుర్తించానన్నారు. జనాభాలో 50శాతం మహిళలు ఉంటే, అందరూ చదువుకునేలా చేశామన్నారు. ఆడబిడ్డలు చిన్నతనం నుంచే వివక్షత ఎదుర్కొంటారన్నారు. పుట్టినప్పటి నుంచి యుక్తవయస్సు వరకు తల్లిదండ్రులపై, తరువాత భర్తలపై, అనంతరం బిడ్డలపై ఆధారపడే పరిస్థితి అన్నారు.

చిన్నచిన్న ఖర్చులకు కూడా వారినే అడగాల్సిన పరిస్థితి. ఆర్థిక స్వాతంత్ర్యం లేకుండా బతికేశారన్నారు. అలాంటి జీవితాలను ద్వాక్రా సంఘాలతో ఉన్నతంగా తీర్చిదిద్దానన్నారు. మహిళా శక్తి ప్రభావం ఎలా ఉంటుందో, దాని ఫలితాలు ఎలా ఉంటాయో ద్వాక్రా సంఘాలతో చేసి చూపించానన్నారు. ద్వాక్రా మహిళలు విదేశాల్లో కూడా ఉపన్యాసాలిచ్చారు. అదీ తెలుగుదేశం మీకు అందించిన గొప్ప అవకాశమన్నారు. ఇప్పుడు నూటికి 75శాతం ఆడవారే ఎక్కువ సంపాదిస్తున్నారు. ఆడవారికి బ్రెయిన్ కుడివైపున బ్లడ్ సర్క్యులేషన్ ఎక్కువ ఉంటే, మగవారికి ఎడమవైపున ఎక్కువ ఉంటుంది. తెలివితేటల్లో మగవాళ్లకంటే ఆడవాళ్లే మిన్న అని ఇటీవలే నిరూపితమైందన్నారు. భగవంతుడు మహిళలకు ఓర్పు, సహనం అందించాడన్నారు. కుటుంబాల నిర్వహణతో పాటు, బిడ్డల్ని ప్రయోజకుల్ని చేయడంలో మీకు మీరేసాటి. 1997లో ఆడబిడ్డలు పుడితే దండగని భావిస్తున్న రోజుల్లో బాలికా శిశుసంరక్ష పథకం తీసుకొచ్చ

సంక్షేమ డైట్ బిల్లులు వెంటనే రిలీజ్ చేయాలి

- గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి

- ప్రభుత్వానికి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేట నిజం ప్రతినిధి): తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన విద్యార్థి గర్జనలో భాగంగా గతనెల ఖమ్మంలో జరిగిన విద్యార్థి సింహగర్జన విజయ వంతానికి సహకరించిన విద్యార్థులకు అభిమానులకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్న సిఎస్ఎస్ఏ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల సత్యనారాయణ రాబోయే రోజుల్లో సంక్షేమ వసతి గృహాల డైట్ బిల్లులు మెస్ చార్జీలు ఫీజు రీయింబర్స్మెంట్ ఇంకా ఖమ్మంలాంటి కొన్ని జిల్లాలలో హాస్టల్లో ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కోసం కొత్త హాస్టల్స్ నిర్మించాలని త్వరలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, సంక్షేమశాఖ కమిషనర్ ని కలిసి వినతిపత్రం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా గురుకులాలకు సొంత భవనాలను దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని భవనాలలో పిల్లలు మగ్గిపోతున్నారని వాపోయారు. కాబట్టి దీనిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థి సమస్యలపై క్యాబినెట్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించే దిశగా చూడాలని తెలంగాణ సోషల్ స్టూడెంట్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణతో పాటు జిల్లా అధ్యక్షులు నాగార్జున తదితరులు ఉన్నారు.

వాయు కాలుష్యాన్ని అధిగమించేందుకు బలమైన భాగస్వామ్యాలతో పెట్టుబడులను పెంచడం అవసరమని స్పష్టం చేసిన శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:కేంద్ర పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మరియు కార్మిక, ఉపాధి మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ ఈ రోజు మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో స్వచ్ఛ వాయు సర్వేక్షణ్ 2023 అవార్డులను ప్రకటించారు. 1వ కేటగిరీ కింద (మిలియన్ ప్లస్ జనాభా) ఇండోర్ మొదటి స్థానంలో నిలవగా ఆ తర్వాత ఆగ్రా మరియు థానేలు ఉన్నాయి. రెండవ కేటగిరీలో (3-10 లక్షల జనాభా) అమరావతి మొదటి ర్యాంక్‌ను పొందగా, మొరాదాబాద్ మరియు గుంటూరు తర్వాతి స్థానాల్లో నిలిచాయి. అదేవిధంగా మూడవ కేటగిరీకి (3 లక్షల కంటే తక్కువ జనాభా) పర్వానూ మొదటి ర్యాంక్‌ను పొందింది. తరువాత కాలా అంబ్ మరియు అంగుల్ ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ యాదవ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 4వ అంతర్జాతీయ స్వచ్ఛమైన వాయు దినోత్సవం (స్వచ్ఛ వాయు దివస్ 2023) పటిష్టమైన భాగస్వామ్యాలను సృష్టించడం, పెట్టుబడులను పెంచడం మరియు వాయు కాలుష్యాన్ని అధిగమించే బాధ్యతను పంచుకోవడం అలాగే "స్వచ్ఛమైన గాలి కలిసి పనిచేయడం"అనే ప్రపంచ థీమ్‌తో జరుపుకుంటున్నట్టు తెలిపారు.

2020 ఆగస్టు 15న గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దేశంలోని ప్రజలందరికీ స్వచ్ఛమైన గాలిని అందించడానికి ప్రభుత్వ నిబద్ధతను ప్రదర్శిస్తూ వారికి ఆరోగ్యకరమైన మరియు ఉత్పాదక జీవితానికి భరోసా ఇస్తూ హోలిస్టిక్ విధానం ద్వారా 100 కంటే ఎక్కువ నగరాల్లో గాలిలో నాణ్యతను మెరుగుపరిచే ప్రణాళికను ప్రకటించారు. పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ (ఎంఒఈఎఫ్‌డసీసి) 2019 నుండి భారతదేశంలోని నగరాలు మరియు ప్రాంతీయ ప్రమాణాలలో వాయు కాలుష్య స్థాయిలను తగ్గించే చర్యలను వివరించే జాతీయ స్థాయి వ్యూహంగా నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఏపి)ని అమలు చేస్తోంది. నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ (ఎన్‌సిఏపి) అన్నివర్గాలను నిమగ్నం చేయడం ద్వారా మరియు అవసరమైన చర్యలను నిర్ధారించడం ద్వారా వాయు కాలుష్యాన్ని వ్యవస్థాగతంగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమం కింద నగర నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికల అమలు కోసం 131 నగరాలను గుర్తించినట్లు శ్రీ యాదవ్ తెలిపారు. లక్ష్యంగా పెట్టుకున్న 131 నగరాల జాతీయ స్థాయి కార్యాచరణ ప్రణాళిక, రాష్ట్ర స్థాయి కార్యాచరణ ప్రణాళికలు డ నగర స్థాయి కార్యాచరణ ప్రణాళికల తయారీ మరియు అమలుపై ఎన్‌సిఏపి దృష్టి పెడుతుంది. ఈ ప్రణాళికల సమన్వయ అమలు లక్ష్యం 131 నగరాల్లో గాలి నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుందని ఆయన తెలిపారు

అన్ని వాటాదారుల సమన్వయం, సహకారం, భాగస్వామ్యం మరియు నిరంతర కృషితో నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్ లక్ష్యాలను సాధించగలమని శ్రీ యాదవ్ అన్నారు.

ఎన్‌సిఏపి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌సిఏపి అమలును పర్యవేక్షించడానికి "ప్రాణా" పోర్టల్‌ను కూడా ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఈ పోర్టల్‌లో, నగరాలు, రాష్ట్రాలు మరియు మంత్రిత్వ శాఖల కార్యాచరణ ప్రణాళికలు వాటి అమలు స్థితి కోసం ప్రతిబింబిస్తాయి మరియు పర్యవేక్షించబడతాయి. అదనంగా, ఇతర నగరాలు ఈ పద్ధతులను అవలంబించడం కోసం నగరాలు అవలంబించే ఉత్తమ పద్ధతులు ప్రాణా పోర్టల్‌లో భాగస్వామ్యం చేయబడ్డాయి.

2021లో గ్లాస్గోలో జరిగిన యూఎన్ఎఫ్‌సిసిసి,కాప్ 26 సందర్భంగా గౌరవప్రదమైన ప్రధాన మంత్రి "మిషన్ లైఫ్" అంటే పర్యావరణానికి జీవనశైలి అని అర్థం ఇచ్చారని శ్రీ యాదవ్ తెలిపారు. పర్యావరణ అనుకూల జీవనశైలిని అవలంబించడానికి మరియు ప్రోత్సహించడానికి మరియు జీవితాన్ని ఒక సామూహిక ఉద్యమం (జన్ ఆందోళన్)గా మార్చడానికి భాగస్వామ్య నిబద్ధతతో, వ్యక్తుల యొక్క గ్లోబల్ నెట్‌వర్క్‌ను సృష్టించడం మరియు పెంపొందించడం ఈ మిషన్ లక్ష్యం అని ఆయన అన్నారు.

ఘన వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇ-వ్యర్థాలు, బయో-మెడికల్ వ్యర్థాలు, బ్యాటరీ వ్యర్థాలు, నిర్మాణ డ కూల్చివేత వ్యర్థాలు మరియు టైర్ మరియు ప్రమాదకర వ్యర్థాలను కవర్ చేసే వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనల నోటిఫికేషన్‌ను శ్రీ యాదవ్ హైలైట్ చేశారు. పర్యావరణ అనుకూలమైన పద్ధతిలో వ్యర్థాల నిర్వహణకు నిర్మాతలు/తయారీదారులు బాధ్యత వహించాలని నిర్ధారించడానికి ఎక్స్‌టెండెడ్ ప్రొడ్యూసర్ రెస్పాన్సిబిలిటీ మరియు పొల్యూటర్ పేస్ ప్రిన్సిపల్స్‌ను పొందుపరిచామని ఆయన చెప్పారు.

ప్రభుత్వం యొక్క ఎస్ఏటిఏటి (సస్టైనబుల్ ఆల్టర్నేటివ్ టువర్డ్స్ అఫర్డబుల్ ట్రాన్స్‌పోర్టేషన్) పథకం కంప్రెస్ బయో-గ్యాస్ (సిబిజి) ఉత్పత్తి ప్లాంట్‌లను నెలకొల్పడం మరియు సిబిజిని గ్రీన్ ఇంధనంగా ఉపయోగించేందుకు మార్కెట్‌లో అందుబాటులో ఉంచడం లక్ష్యంగా పెట్టుకుందని కేంద్ర మంత్రి తెలిపారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ మరియు పరిసర ప్రాంతాల కోసం ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ కోసం ఒక చట్టబద్ధమైన కమిషన్‌ను కలిగి ఉండి, మొత్తం ఎయిర్‌షెడ్‌ను దాని అధికార పరిధిగా తీసుకుంటుందని మంత్రి చెప్పారు.

బీఆర్ఎస్‌లో సీపీఎం జిల్లా నాయకుల చేరిక

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 8: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరుతున్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో సీపీఎం పార్టీకి చెందిన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు, యాచారం మండలం చింతుల్ల గ్రామానికి చెందిన ఎంపీ నర్సింహ, పార్టీ మాజీ కార్యదర్శి ఎంపీ జంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు సామియల్, వార్డు సభ్యుడు ఎదుటి వెంకటేష్‌తో పాటు మరో యాభైమంది బీఆర్ఎస్ లో చేరారు.

ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి కండువాను కప్పి ఆహ్వానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో చేరిన వారికి తగిన గుర్తింపు ఇస్తామని , పార్టీ గెలుపు కోసం ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో మరోసారి బీఆర్ఎస్‌పార్టీ జెండా ఎగురవేయటం ఖాయమన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా గెలుపొంది హాట్రిక్ సాధించటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం మండలం బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి పాశ్చబాషతో పాటు పార్టీ మండల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

వీర్యం, అండం లేకుండానే పిండాన్ని సృష్టించిన ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు

- మూలకణం వినియోగించి ల్యాబ్‌లో అభివృద్ధి

జెరూసలేం సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: ఇజ్రాయెల్ శాస్త్రవేత్తలు అద్భుతం చేశారు. స్త్రీ, పురుషుల కలయికతో సంబంధం లేకుండానే పిండాన్ని సృష్టించారు. ఒక జీవి ప్రాణం పోసుకోవాలంటే అండం, శుక్రకణం తప్పనిసరి. ఏవో కొన్ని ఏకకణ జీవుల్లో మాత్రమే ఇందుకు మినహాయింపు. మనిషి పుట్టుకకు మాత్రం అండం, శుక్రకణం తప్పక కలవాల్సిందే. కానీ, ఇకపై వాటితో అవసరం లేకుండానే పిల్లలను పుట్టించవచ్చని శాస్త్రవేత్తలు నిరూపించారు. జీవకణంతో మానవ పిండాన్ని సృష్టించారు. అదికూడా మహిళ గర్భంలో కాకుండా ప్రయోగశాలలో సృష్టించటం విశేషం. రెహోవొత్‌లోని వీజ్‌మన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌కు చెందిన పరిశోధకుల బృందం ఈ విప్లవాత్మక ఆవిష్కరణ చేసింది. మనిషి మూలకణాన్ని ఉపయోగించి అచ్చం మానవ పిండాన్ని పోలిన ఆకారాన్ని వారు సృష్టించారు. ఈ పిండం ప్రయోగశాలలో 14 రోజులపాటు పెరిగింది. తల్లిగర్భంలో పిండం రూపుదాల్చే ప్రారంభ దశలో ఎలా ఉంటుందో ఈ కృత్రిమ పిండం కూడా అచ్చం అలాగే ఉన్నదని పరిశోధకులు తెలిపారు.సాధారణంగా గర్భం దాల్చినప్పుడు మొదటి నెలలోనే సమస్యలు తలెత్తుతాయి. ఆ సమయంలోనే గర్భవిచ్ఛిత్తి అయ్యే అవకాశాలు ఎక్కువ గా ఉంటాయి. దీంతో అసలు ఆ సమయంలో పిండం పెరుగుదల ఎలా ఉంటుందో తెలుసుకోవాలని ఇజ్రాయెల్ పరిశోధకులు అనుకున్నారు. పరిశోధకులు మొదట ఎలుకలపై ఈ అధ్యయనం చేసి సఫలం అయ్యారు. అనంతరం ప్రయోగశాలలో పిండం రూపొందించేందుకు పూనుకున్నారు. మూలకాణాలను సేకరించి వాటిపై పరిశోధనలు చేశారు. ఓ కణం పిండంగా మారాలంటే ప్లాసెంటా, మెంబ్రెన్, యోల్క్ శాక్, అమ్నియోటిక్ శాక్ తదితరాలు అవసరమవుతాయి. దీని కోసం మూల కణానికి ముందుగానే పిండంగా మారేలా ప్రోగ్రామింగ్ చేశారు. మూల కణం పిం డంగా మారేందుకు నాలుగు రకాల కణాలను రసాయనాలను ఉపయోగించి ప్రేరేపితం చేశారు. వాటిలో మొదటిది ఎపిబ్లాస్ట్ కణాలు. ఇవి పిండంగా మారేందుకు అవసరమవుతాయి. రెండోది ట్రోపోబ్లాస్ట్ కణాలు.. ఇవి ప్లాసెంటాను ఉత్పత్తి చేస్తా యి. మూడోది హైపోబ్లాస్ట్ కణాలు.. ఇవి పిండానికి అవసరమైన యోల్క్ శాక్ (పొర)ను రూపొందించేందుకు దోహదపడతాయి. నాలుగోది మెసోడెర్మ్ కణాలు.. ఇవి అమ్నియోటిక్ శాక్‌గా రూపాంతరం చెందుతాయి. అయితే 120 రకాల కణా లను పంస్పరం మిక్స్‌డ్ చేయగా.. వాటిలో 1 శాతం మాత్రమే సఫలమై పిండంగా రూ పాంతరం చెందింది. అనంతరం మానవుల తరహాలోనే గర్భధారణ పరీక్ష చేసేం దుకు వీలుగా హార్మోన్‌ను సైతం ఈ పిండం విడుదల చేసినట్టు పరిశోధకులు తెలిపారు.

ఏఆర్ కానిస్టేబుల్ ఆత్మహత్య

అమరావతి, సెప్టెంబర్ 8:కర్నూలు నగరంలోని సంతోష్ నగర్ కాలనీలో గల లోకాయుక్త కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. లోకాయుక్త కార్యాలయంలోని బాత్రూంలో ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. సత్యనారాయణ మెడికల్ లీవ్ లో ఉండి.. శుక్రవారమే విధుల్లోకి చేరారు. అంతలోనే ఆత్మహత్యకు చేసుకోవడంపై అనుమానాలకు తావిస్తుంది. అతని తండ్రి పోలీస్ అధికారిగా పనిచేసి పదవి విరమణ చేశారు.కర్నూలు నాలుగో పట్టణ సీఐ శంకరయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతిచెందిన సత్యనారాయణకు భార్య, ఓ కుమారుడు ఉన్నారు.

రెండవ ఎసిటిసిఎం నావ, ఎల్ఎస్ఎఎం 16 (యార్డ్ 126) అప్పగింత

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8:భారత ప్రభుత్వ ఆత్మనిర్భర్ భారత్ చొరవలకు అనుగుణంగా పూణెలోని ఎంఎస్ఎంఇ అయిన ఎం/ఎ స్ సూర్యదీప్త ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ తో పదకొండు సాయుధ నావల నిర్మాణం, సరఫరా కోసం ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా ఎల్ఎస్ఎఎం 16 (యార్డ్ 126) శ్రేణికి చెందిన రెండవ పెద్ద నావను 06 సెప్టెంబర్ 2023న కమడోర్ ఎంవి రాజ్ కృష్ణ, సిఒఎ (ఎంబిఐ) సమక్షంలో భారతీయ నావికాదళానికి అప్పగించారు. ఈ నావను ఇండియన్ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ (ఐఆర్ఎస్) వర్గీకరణ నిబంధనలకు లోబడి 30 ఏళ్ళ జీవితకాలంతో నిర్మించారు. ప్రధాన, అనుషంగిక పరికరాలు/ వ్యవస్థలను దేశీయ ఉత్పత్తిదారుల నుంచి తీసుకున్న క్రమంలో, రక్షణ మంత్రిత్వ శాఖ చొరవ అయిన మేక్ ఇన్ ఇండియాకు పతాకధారిగా ఈ నావ సగర్వంగా నిలువనుంది.

రేవుకట్ట, రేవుల బయుట భారతీయ నావికాదళ నౌకలకు రవాణా, వస్తువులను/ మందుగుండు సామాగ్రిని ఎక్కించి, దించడంలో ఎసిటిసిఎం నావను ప్రవేశపెట్టడం అన్నది కార్యాచరణ నిబద్ధతకు ప్రేరణను ఇవ్వనుంది.

బ్రైట్ స్టార్ -23 విన్యాసాల కోసం ఈజిప్టులోని అలెగ్జాండ్రియాలో ఐఎన్ఎస్ సుమేధ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 8: బ్రైట్ స్టార్-23 విన్యాసాలలో పాలు పంచుకునేందుకు 06 సెప్టెంబర్ 2023న ఐఎన్ఎన్ సుమేధ ఈజిప్టులోని పోర్ట్ అలెగ్జాండ్రియాను చేరుకుంది. బహుళ జాతి త్రిదళాల సైనిక విన్యాసాల ఈ ఎడిషన్‌లో 34 దేశాలు పాల్గొననున్నాయి. మధ్య ప్రాచ్యం డ ఉత్తర ఆఫ్రికా ప్రాంతంలో జరుగనున్న అతిపెద్ద ఉమ్మడి సైనిక విన్యాసమిది.

బ్రైట్ స్టార్ 23 విన్యాసాలను రెండు దశలలో నిర్వహించనున్నారు. ఓడరేవు దశలో అంతర్ నౌక సందర్శనలు, వృత్తిపరమైన అభిప్రాయాలు ఇచ్చి పుచ్చుకోవడాలు, క్రీడలు, సముద్ర దశకు ప్రణాళిక, నిర్వహణపై చర్చల వంటి విస్తృత కార్యకలాపాలు ఉంటాయి. సముద్ర దశలో ప్రత్యక్ష ఆయుధాల కవాతు సహా క్రాస్ డెక్ ఫ్లయింగ్ ర(అంతర్ నౌకల నుంచి విమానాలు ఎగరడం), ఉపరితల వ్యతిరేక, వాయు వ్యతిరేక విన్యాసాల వంటి సంక్లిష్టమైన, అత్యంత తీవ్రమైన విన్యాసాలు ఉండనున్నాయి. భాగస్వామ్య దేశాల నుంచి సముద్ర భద్రతా ఆపరేషన్ల ఉత్తమ కార్యాచారణల నుంచి లబ్ధి పొందడంతో పాటు పరస్పర చర్యలను మెరుగుపరచుకోవడానికి, ప్రదర్శించడానికి ఈ విన్యాసాలు అవకాశాన్ని కల్పిస్తాయి.

బ్రైట్ స్టార్ విన్యాసాలలో భారతీయ నావికాదళం పాలుపంచుకోవడం ఇదే తొలిసారి. ఇందులో స్నేహపూర్వక విదేశీ నావికాదళాలకు చెందిన నౌకలు కూడా పాలుపంచు కుంటున్నాయి. ఈ కసరత్తులు రెండు వారాల పాటు తీవ్రమైన కార్యకలాపాలు, శిక్షణతో సాగుతాయి. ఇందులో పాల్గొనే నౌకాదళాలు ఒక సమగ్ర శక్తిగా కలిసి పని చేయగల సామర్థ్యాన్ని పునరుద్ఘాటించడం, సహకార శిక్షణ, పరస్పర అవగాహన ద్వారా సముద్ర భద్రత, ప్రపంచ స్థిరత్వాన్ని పట్టి చూపాలన్న తమ ఉమ్మడి నిబద్ధతను పట్టి చూపాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

కమాండర్ ఎంసీ చందీప్ నేతృత్వంలోని సుమేధ, దేశీయంగా నిర్మించిన నావల్ ఆఫ్ షోర్ పాట్రోల్ వెస్సెల్స్‌లో (ఎన్ఒపివి - సముద్రతీర పహారా నౌకలో మూడవది. ఇది సుదీర్ఘక్షమతను కలిగి ఉండటమే కాక అవసరమైన, తగిన ఆయుధాలను, సెన్సార్లను అమర్చి ఉండటంతో పాటుగా సమగ్ర హెలికాప్టర్‌ను ఎక్కించుకోగల సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. ఆత్మనిర్భర్ భారత్ దార్శనికతను పట్టి చూపే భారతీయ నౌకా నిర్మాణ పరిశ్రమ సామర్థ్యాలకు సాక్ష్యంగా విభిన్న కార్యాచరణ మిషన్ల కోసం వినియోగించగల అత్యంత శక్తివంతమైన వేదిక నిలుస్తుంది.

శ్రీసిటీని సందర్శించిన స్టాన్ ఫోర్డ్ వర్సిటీ బృందం

తిరుపతి, సెప్టెంబర్ 8: అమెరికా కు చెందిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మ్యాథమెటిక్స్ (ఎస్ త్ ఈ ఎం) విభాగానికి చెందిన 20మంది అధ్యాపకులు, విద్యార్థుల, ప్రతినిధుల బృందం ఈరోజు శ్రీసిటీని సందర్శించారు. ప్రొఫెసర్ మైకెల్ కోచెండర్‌ఫర్, పీహెచ్‌డీ స్కాలర్ డైలాన్ మిచెల్ అస్మార్ నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీసిటీ చైర్మన్ సి.శ్రీని రాజు వర్చువల్ మోడ్‌లో వీరితో మాట్లాడుతూ? "వర్క్, లివ్, లెర్న్, ప్లే" సూత్రం ఆధారంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా పచ్చదనం, పరిశుభ్రత, పారిశ్రామిక అనుకూల వాతావరణంలో శ్రీసిటీ ప్రగతి సాగుతోందని ఆయన పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి సుస్థిరత అభివృద్ధి లక్ష్యాలకు (ఎస్‌డిజి) అనుగుణంగా సౌర విద్యుత్ ఉత్పత్తి, నీటి నిర్వహణ తదితర వివిధ సుస్థిరత కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పారిశ్రామిక విస్తరణ, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను కాపాడడంపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. భారతదేశంలో మొట్టమొదటి కార్బన్-న్యూట్రల్ పారిశ్రామికవాడగా శ్రీసిటీ అవతరించాలన్నది తమ ఆకాంక్ష అన్నారు.

శ్రీసిటీ ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, రవాణా అనుసంధానం, ఇతర ప్రత్యేకతల గురించి సతీష్ కామత్ వివరించారు. పెప్సికో, క్యాడ్‌బరీస్, కోల్‌గేట్ పామోలివ్, ఎఫీఎ-చార్ట్ ఇండస్ట్రీస్, బాల్ కార్పొరేషన్, కెల్లాగ్స్, వెస్ట్ ఫార్మా సహా పదకొండు ప్రముఖ అమెరికన్ కంపెనీలతో పాటు ప్రపంచంలోని 28 దేశాలకు చెందిన 210 పరిశ్రమలు శ్రీసిటీలో ఏర్పాటైనట్లు తెలిపారు. శ్రీసిటీ ప్రాజెక్ట్ ఖచ్చితమైన ప్రణాళిక, అమలు, ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాల పట్ల స్టాన్‌ఫోర్డ్ బృంద సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీసిటీ మోడల్, ఇక్కడ అమలు చేస్తున్న సుస్థిరత కార్యక్రమాలను నేరుగా వీక్షించి అర్థం చేసుకోవడమే తమ పర్యటన ఉద్దేశంగా వారు తెలిపారు. శ్రీసిటీ గురించి వీరు లేవనెత్తిన పలు ప్రశ్నలు, సందేహాలను శ్రీని రాజు, సతీష్ కామత్ తమ వివరణలతో నివృత్తి చేశారు.

చర్చల అనంతరం, ప్రతినిధుల బృందం శ్రీసిటీ పరిసరాలను చుట్టిచూశారు. ఐ ఎఫ్ ఎఫ్, వెస్ట్ ఫార్మా పరిశ్రమలను సందర్శించి, అక్కడ పనుల పురోగతిని నిశితంగా పరిశీలించారు. అక్కడ నుంచి క్రియా విశ్వవిద్యాలయాన్ని సందర్శించి అధ్యాపకులు, విద్యార్థులతో సంభాషించారు. క్రియా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నిర్మలరావు అతిథులకు స్వాగతం పలికి, స్టాన్‌ఫోర్డ్, క్రియా విద్యార్థులతో ప్రత్యేక పరస్పర చర్చా కార్యక్రమం నిర్వహించారు. క్రియా అడ్మిషన్ విధానం, కోర్సు సమాచారం, శ్రీసిటీ పారిశ్రామిక, వ్యాపార వాతావరణంలో చదువుకోవడం వల్ల కలిగే విశిష్ట ప్రయోజనాలు, స్టూడెంట్ క్లబ్‌లు మొదలైన పలు అంశాల గురించి స్టాన్‌ఫోర్డ్ విద్యార్థులు తమ సందేహాలు నివృత్తి చేసుకోగా, స్టాన్‌ఫోర్డ్ కోర్సులు, వాటి కంటెంట్ గురించి క్రియా విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.

ప్రతి బుధ, శుక్రవారాల్లో "జగనన్నకు చెబుదాం"- కలెక్టర్

మచిలీపట్నం, సెప్టెంబర్ 8 : ప్రజల సమస్యలు పరిష్కరించి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల పట్ల సంతృప్తి స్థాయిని పెంపొందించేందుకు "జగనన్నకు చెబుదాం"కార్యక్రమం అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి బుధవారం, శుక్రవారాలలో ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారం మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మచిలీపట్నం జిల్లా కలెక్టర్ శుక్రవారం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ? జిల్లాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాలు ప్రతి బుధవారం శుక్రవారంలలో మండల కేంద్రాల్లో నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు నెంబరు 17 75 జారీ చేసిందన్నారు.

సెప్టెంబర్ నెలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం షెడ్యూల్ కలెక్టర్ వివరించారు. సెప్టెంబర్ 13వ తేదీన గన్నవరం నియోజకవర్గంలో ఉంగుటూరు, 15వ తేదీ అవనిగడ్డ నియోజకవర్గంలో కోడూరు, 20వ తేదీ పామర్రు నియోజకవర్గంలో మొవ్వ, 22వ తేదీ పెనమలూరు నియోజకవర్గంలో ఉయ్యూరు, 27వ తేదీ గుడివాడ నియోజకవర్గంలో నందివాడ, 29వ తేదీ పెడన నియోజకవర్గంలో కృత్తివెన్ను, అక్టోబర్ 4వ తేదీ మచిలీపట్నంలో ఆయా మండల కేంద్రాల్లో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రజల నుండి అందిన అర్జీలు శాఖల వారీగా క్రోడీకరించి, మధ్యాహ్నం నుంచి ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, వచ్చిన అర్జీలపై పరిష్కార చర్యలు తీసుకుంటారని కలెక్టర్ తెలిపారు.

మండల కేంద్రాల్లో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఉదయం నుండి సాయంత్రం వరకు జిల్లా అధికారులు మండలంలోనే ఉండి పచ్చిన అర్జీలపై పరిష్కార చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయా మండలాలకు చెందిన ప్రజలు ఈ విషయం గమనించి, వారి మండలాల్లో జగనన్నకు చెబుదాం నిర్వహించే తేదీల్లో వారి సమస్యలపై అర్జీలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం క్రింద జిల్లాలో ఇప్పటివరకు అందిన 6,800 అర్జీలలో 5,110 పరిష్కరించినట్లు, మిగతావి వివిధ పరిష్కార దశల్లో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం యధావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

డి ఆర్ ఓ ఎం వెంకటేశ్వర్లు, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ బి.శివ నారాయణరెడ్డి పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్నారు.

ఎన్సీపీ చీఫ్‌గా అజిత్ పవార్ నియామకం చట్టవిరుద్ధం.. ఈసీకి తెలిపిన శరద్ పవార్ వర్గం

ముంబై: నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) చీఫ్‌గా అజిత్ పవార్ నియామకం చట్టవిరుద్ధమని శరద్ పవార్ వర్గం తెలిపింది. కొందరు ఎమ్మెల్యేల సంతకాల ఆధారంగా తనను తాను పార్టీ చీఫ్‌గా నియమించుకునేందుకు ఏకపక్షంగా ఆయన ప్రయత్నించినట్లు ఆరోపించింది. ఎన్సీపీ రాజ్యాంగం దీనికి అనుమతించదని పేర్కొంది. వివాదాస్పద తీర్మానంలో సంతకం చేసిన వారిలో నంబర్ 1గా అజిత్ పవార్ ఉన్నారని పేర్కొంది. ఈ మేరకు ఎన్నికల సంఘం (ఈసీ)కి శరద్ పవార్ వర్గం వివరణ ఇచ్చింది. అలాగే ఎన్సీపీలో ఎలాంటి చీలిక లేదని స్పష్టం చేసింది.

కాగా, ఎన్సీపీలో తిరుగుబాటు చేసిన అజిత్ పవార్ తన వర్గం ఎమ్మెల్యేలతో కలిసి బీజేపీ-శివసేన రెబల్ వర్గం ప్రభుత్వంలో చేరారు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్టీలో సుమారు 40 మంది ఎమ్మెల్యేల మద్దతు తమకు ఉందన్న అజిత్ పవార్ వర్గం, అనర్హత వేటు నుంచి తప్పించుకునేందుకు పార్టీ

పాలమూరు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా భీంపల్లి శ్రీకాంత్

హైదరాబాద్, సెప్టెంబర్ 8:పాలమూరు జిల్లాకు చెందిన ప్రముఖ కవి, ఉపాధ్యాయులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు – 2023 ను మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ చే అందుకున్నారు. సెప్టెంబర్ 5 న పాలమూరు జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్, క్రీడా, సాంస్కృతిక, యువజన సర్వీసులు, పురావస్తు, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురువుకు ఉన్నతమైన స్థానం ఉందన్నారు. అలాంటి గురువు స్థానాన్ని పొందాలంటే ఎంతో అదృష్టం కావాలన్నారు. భావిభారత నిర్మాతగా గురువును పూజిస్తామన్నారు. ఎంతో కష్టపడి గురువు స్థానాల్లో చేరిన గురువులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రవినాయక్, ఎస్పీ నరసింహ, అడిషనల్ కలెక్టర్ మోహనరావు, డి.ఆర్.ఓ. అనిల్ కుమార్, డి.ఇ.ఓ రవీందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ యాదయ్య, సి.ఎం.ఓ. భైకని బాలుయాదవ్, ఎ.ఎం.ఓ. దుంకుడు శ్రీనివాస్, పలం ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్స్ కాన్వెంట్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): పట్టణంలోని కిడ్స్ కాన్వెంట్ పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలు నయనానందకరంగా నిర్వహించారు.

ఈ వేడుకల్లో చిన్నారులు వేసిన గోపికలు మరియు చిన్ని కృష్ణుని వేషధారణలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణ ను తెచ్చాయి. వేడుకల్లో భాగంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నారులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరెస్పాండెంట్ నరాల దేవేందర్ ప్రిన్సిపాల్ ధరక్షన్ వసు పియ ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): వేములవాడనియోజకవర్గంలోని కోనరావుపేట మండలం కనగర్తి ఎంపీటీసీ భర్త లింగంపల్లి లింగయ్య, అలాగే నాగారం గ్రామానికి చెందిన కీసరి నర్సింగం ఇటీవల మరణించగా వారి కుటుంబాలను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట సర్పంచులు బాపు రెడ్డి,అనిల్, బాస లావణ్య– శ్రీను,నాగారం ఎంపీటీసీ మల్లేశం, మాజీ ఎంపీటీసీ రవీందర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, వంగపెల్లి శ్రీనివాస్,కచ్చకాయల మహేష్,ఉప్పుల ప్రదీప్, నాగేందర్,కిరణ్, దేవరాజు, గోపాల్ రెడ్డి, భూం రెడ్డి,రవి, తదితరులు ఉన్నారు.

ఘనంగా దండుమైసమ్మ విగ్రహ ప్రతిష్ట.. పాల్గొన్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): సూర్యాపేట నెమ్మికల్ దండుమైసమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి దంపతులు హాజరయ్యారు. యంత్ర ప్రతిష్ట, దేవి విగ్రహ, శిఖరం, బలిపీఠ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేలాది మంది భక్తుల జయజయ ధ్వానాలతో నెమ్మికల్ పరిసరాలు ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఆలయ శిఖరానికి పూజలు చేసేందుకు ఏర్పాటు చేసిన క్రేన్ మొరాయించడంతో సెంట్రింగ్ కర్రల సహాయంపై మంత్రి దంపతులు పైకి చేరుకొని కుంభాభిషేకం నిర్వహించారు. ఐదు గంటల పాటు ఆలయ విగ్రహప్రతిష్ఠా వేడుకల్లో పాల్గొన్న అనంతరం అమ్మవారికి తొలిపూజలు చేసిన మంత్రి దంపతులు హారతిని స్వీకరించారు.పూజా కార్యక్రమాల అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రపాదారి వెంట వెళ్లే వాహనదారులను అనునిత్యం ప్రమాదాల బారిన పడకుండా చల్లనిచూపులతో దండు మైసమ్మ కాపాడుతున్నదని, ప్రతీ ఒక్కరికీ అమ్మవారి కటాక్షం కలగాలని ఆకాంక్షించారు. వేడుకల్లో పాల్గొన్న ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ దంపతులు, జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమాల అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్యాంక్ ఆఫ్ ఇండియా 118 వార్షికోత్సవ వేడుకలు

– బెస్ట్ కస్టమర్ గా నిలిచి ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణకార సంఘం

విశాఖపట్నం సెప్టెంబర్ 8 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశంలో ఖాతాదారులు అభివృద్ధి పట్ల సహకారంగా పనిచేస్తున్న బ్యాంక్ ఆఫ్ ఇండియా 118 వార్షికోత్సవ వేడుకలు విశాఖపట్నం పూర్ణ ట్రేడ్ సెంటర్ కాంప్లెక్స్ లో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ రామ్ మోహన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత ఏడు సంవత్సరాలుగా రాష్ట్రాల్లో ఉన్న స్వర్ణకార కుటుంబాలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముద్రలోను ద్వారా అండగా నిలిచిన సంస్థ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనీ వేణుమాధవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సహకారం దేశంలో ఉన్న స్వర్ణకారులందరికి అందే విధంగా ప్రతి రాష్ట్రంలో స్వర్ణకార చైతన్య సదస్సులు పెట్టి బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఇస్తున్నటువంటి సేవలను అన్ని రాష్ట్రాల్లో స్వర్ణకారులకు అందించే దిశగా ముందుకు వెళుతున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో బ్యాంకు ఖాతాదారులు స్టాల్ అందరికి వేణుమాధవ్ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఉత్తమ కస్టమర్ గా ఉన్న ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం తరపున రాష్ట్ర అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ గారిని శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో విశాఖ నగర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు ముదపాక రవి ప్రధాన కార్యదర్శి పెద్దపూడి బ్రహ్మాజీ కోశాధికారి ఈర్ని ప్రకాష్ బ్యాంక్ అప్రైజర్ పెట్ల గోపి బ్యాంక్ కస్టమర్లు స్టాల్ పాల్గొన్నారు

ఎంబీబీఎస్ ప్రవేశాల రిపోర్టింగ్ గడువు పొడగింపు

వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ఎంబీబీఎస్ రెండో విడత ప్రవేశాల రిపోర్టింగ్ గడువును శుక్రవారం సాయంత్ర వరకు పొడిగిస్తూ కాళోజీ హెల్త్ యూనివర్సిటీ గురువారం ప్రకటన విడుదల చేసింది. రెండో విడుత ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు పూర్తయిన తర్వాత సెప్టెంబర్ 7ని రిపోర్టింగ్ గడువుగా మొదట నిర్ణయించారు. గురువారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావును పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి రిపోర్టింగ్ గడువును పెంచాలని మెడికల్ కౌన్సిల్ కమిటీ(ఎంసీసీ) నిబంధనల ప్రకారం మూడో విడత కౌన్సెలింగ్ అవకాశాన్ని కల్పించాలని లేకపోతే తెలంగాణ విద్యార్థులకు నష్టం కలుగుతుందని వివరించారు.స్పందించిన మంత్రి అభ్యర్థుల వినతిని పరిగణలోకి తీసుకొని రెండో విడుత అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో పాటు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతిని ఆదేశించారు.

ఈమేరకు రెండో విడుత కౌన్సెలింగ్ సీటు సాధించిన విద్యార్థులకు రిపోర్టింగ్ గడువును సెప్టెంబర్ 8వ తేదీ శుక్రవారం సాయంత్రం వరకు పెంచుతూ సంబంధిత ధ్రువపత్రాలతో కేటాయింపు జరిపిన కళాశాలల్లో రిపోర్టు చేయాలని తెలియజే.. మూడో విడుత కౌన్సెలింగ్ పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తామని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

ఉక్రెయిన్‌కు యురేనియం షెల్స్‌ను సరఫరా చేసేందుకు అమెరికా

న్యూయార్క్ సెప్టెంబర్ 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: ఉక్రెయిన్‌కు యుద్ధ ట్యాంక్‌లను అమెరికా అందజేయనున్న విషయం తెలిసిందే. అబ్రామ్స్ యుద్ధ ట్యాంక్‌ల్లో వాడే యురేనియం షెల్స్‌ను సరఫరా చేసేందుకు అమెరికా సిద్ధమైంది. రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్‌కు ఆయుధాలను అమెరికా సరఫరా చేస్తున్నది. అయితే వివాదాస్పద యురేనియం ట్యాంక్ షెల్స్‌ను ఉక్రెయిన్‌కు ఇవ్వడాన్ని రష్యా ఖండిస్తోంది. ఇటీవల అమెరికా దౌత్యవేత్త ఆంటోనీ బ్లింకెన్ ఉక్రెయిన్‌లో పర్యటించారు. ఆ సమయంలోనే 120ఎంఎం యురేనియం ట్యాంక్ రౌండ్లను సరఫరా చేసేందుకు అమెరికా అంగీకరించింది. వీటిని ఎం1 అబ్రామ్స్ ట్యాంకుల్లో వాడనున్నారు. అయితే ఈ ఏడాది చివరకు వరకు ఈ ఆయుధాలను ఉక్రెయిన్‌కు చేరవేయనున్నారు.డిప్లీటెడ్ యురేనియం ఆయుధాలను దాడులకు వాడనున్నారు. క్షీణించిన యురేనియంను షెల్లింగ్ ఆయుధాలకు ప్లేటింగ్‌గా వాడుతారు. బుల్లెట్ల చివర, మోర్టార్ రౌండ్లు, ట్యాంక్ షెల్స్‌కు కూడా క్షీణించిన యురేనియంను వినియోగిస్తారు. దీని వల్ల ఆ ఆయుధం కచ్చితత్వంతో దూసుకెళ్తుందని అంచనా.సుమారు 31 ఎం1ఏ1 అబ్రామ్స్ యుద్ధ ట్యాంక్‌లను ఉక్రెయిన్‌కు అమెరికా సరఫరా చేయాలని భావిస్తోంది. డిప్లీటెడ్ యురేనియంతో తయారైన ట్యాంక్ షెల్.. చాలా వేగంగా శత్రు ట్యాంక్‌లను చేధించగలుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

సోషల్ మీడియాలో ఇతరుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తూ పోస్ట్‌లు చేస్తే కఠిన చర్యలు-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

-సోషల్ మీడియాలో వచ్చే పోస్ట్‌లపై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): సోషల్ మీడియాలో ఇతరుల పట్ల అనుచిత వాక్యాలు చేస్తూ పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. కోనరావుపేట్, ఇల్లంతకుంటా పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతరుల పట్ల సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన 11 మందిని బైండోవర్ చేయడం జరిగిందని అట్టి సంఘటనలు దృష్టిలో ఉంచుకొని జిల్లా పోలీస్ శాఖ సోషల్ మీడియాలో ఇతరుల మనోభావాలు దెబ్బతిసేలా వ్యవహరిస్తూ వ్యక్తిగత విమర్శలు చేసే వారిపై ప్రత్యేక దృష్టి సారించి అలాంటి వారి పై మరియు వాట్సప్ గ్రూప్ అడ్మిన్ లపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ×రాబోవు పండుగల సందర్భంగా, ఎన్నికల సందర్భంగా చట్ట విరుద్ధంగా కులాలు, మతాలు,పార్టీలు,వర్గాల మధ్యవిభేదాలు ,శత్రుత్వాలు సృష్టించేలా సోషల్ మీడియాలో ఎవరైనా పోస్టులు పెట్టినా,వాట్సప్ గ్రూప్ లలో ఫార్వార్డ్ చేసిన పోస్టులు పెట్టిన వారితోపాటు ఆ గ్రూప్ అడ్మిన్ లపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ఎవరైనా గ్రూపులలో పోస్టులు పెట్టేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించి పెట్టాలని, అలాగే గ్రూప్ అడ్మిన్ లు ఆ గ్రూప్ పై పూర్తి నియంత్రణ కలిగి ఎలాంటి చట్ట వ్యతిరేక పోస్టులు పెట్టకుండా, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా చూడాలని సూచించారు.

టెట్ పరీక్షను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి: జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 8:(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో సెప్టెంబర్15వ తేదీన నిర్వహించబోయే టెట్ పరీక్షలను పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ.డి. ఓ సి. లోని తన ఛాంబర్ లో టెట్ పరీక్షల నిర్వహణ,ఏర్పాట్ల పై జిల్లా అదనపు కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ టెట్ పరీక్షలను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలు 15వ తేదీన ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మొదటి పేపర్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5 గంటల వరకు రెండవ పేపర్ పరీక్షలునిర్వహించనున్నామన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలో మొదటి పేపర్ కు 3378 మంది విద్యార్థులు,రెండోవ పేపర్ 2937 మంది హాజరుకానున్నారని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లాలోనీ సిరిసిల్ల పట్టణంలో మొదటి పేపర్ వ్రాసేవారికి 15 సెంటర్లు, సెకండ్ పేపర్ వ్రాసేవారికి కొరకు 14 సెంటర్లు ఏర్పాటు చేసామన్నారు. ఈ నెల 15వ తేదీన నిర్వహించే పరీక్షలో హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష ప్రారంభం కావడానికి ముందే పరీక్ష కేంద్రంలో ఉండాలనిసూచించారు. అభ్యర్థులు ఎలక్ట్రానిక్పరికరాలు, సెల్ ఫోన్లు తీసుకు రావద్దని సూచించారు.హాల్ టికెట్ లలో ఏమైనా తప్పులుంటే జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయంలో సరైన పత్రాల తో హాజరై సవరించుకోవాలని సూచించారు.పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు చేయాలని, జిరాక్స్ సెంటర్లు మూసి ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, పోలీసు శాఖ కు సూచించారు. పరీక్షా కేంద్రములో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సెస్ అధికారులను ఆదేశించారు. సీసీ కెమెరాల నిఘా లోనే పేపర్లు తెరవాల్సి ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారులు పరీక్ష సమయాలను అనుసరించి ఆర్టీసీ బస్సులను సరిపడా నడపాలన్నారు. మున్సిపల్ అధికారులు పరీక్ష కేంద్రాలలో అవసరమైన మౌలిక సదుపాయాలసమకూర్చాలన్నారుఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ అజీమ్ , సెస్ ఎండీ ఎస్ సూర్య చంద్ర రావు,జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ రజిత, ఆర్టీసీ, పోలీస్, సెస్, ట్రేజరీ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కారెక్కిన 'జూపల్లి' వర్గీయులు.. కండువా కప్పి ఆహ్వానించిన కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం

కొల్లాపూర్ , సెప్టెంబర్ 8: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్‌లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు వర్గీయులు 20 మంది శుక్రవారం గులాబీ పార్టీ గూటికి చేరారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఎన్నెస్‌బెట్లకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా.. వారందరికీ గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో చేరిన అందరికీ సముచిత గౌరవం, స్థానం ఉంటుందన్నారు. కార్యకర్తలకు ఏ కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటామని చెప్పారు. అనంతరం పార్టీలో చేరిన పలువురు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే హయాంలో కొనసాగుతున్న ప్రగతిశీల పరిపాలనకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు.

టీఎన్జీవో ఆధ్వర్యంలో పువ్వాడ నాలుగేళ్ళ సంబరాలు

– అభివృద్ధి ప్రధాతకు అభినందన ప్రశంస ఫోటో ప్రేమ్‌ను అందజేసిన టీఎన్జీవో,జిల్లా అధ్యక్షులు

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): జిల్లా అభివృద్ధి ప్రధాత,ఖమ్మం నియోజకవర్గ రూపురేఖలు మార్చి ప్రజానీకం మెప్పు పొంది...మంత్రిగా తన నాలుగేళ్ళ ప్రస్థానంలో సీఎం కేసీఆర్,ఐటిశాఖ మంత్రి కేటీఆర్ ఆశీస్సులతో జిల్లాకు నిధుల వరద పారించి నలు దిక్కుల అభివృద్ధిని చేసి చూపిస్తూ ప్రజాశీస్సులు పొందుతున్న మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు షేక్ అష్ఫల్ హసన్, ఆర్.వి.ఎస్.సాగర్, ఉద్యోగ జేఏసీ నాయకులు టి.సునీల్ రెడ్డి, శ్రీనివాసరావు, హాకీం, బిక్కులు సహచర ఉద్యోగులతో కలిసి నాలుగేళ్ళ పూర్తైన సందర్భంగా సంబరాలను ఘనంగానిర్వహించారు.

ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న మతా శిశు కేంద్రం ఆవరణలో ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కట్ చేసి ఉద్యోగుల సంబరాల కార్యక్రమంలో పాల్గొన్నారు. నాలుగేళ్లు మంత్రి పదవి పూర్తి చేసుకున్న నేపథ్యంలో అష్ఫల్ హసన్ పూల బొకేన్ అందజేసి అభినందనలు తెలియజేశారు. మహిళ ఉద్యోగులు మంత్రిని శాలువతో సత్కరించారు. ఉద్యోగులు మంత్రి అజయ్ కుమార్ కు కేక్ తినిపించి హర్షం వ్యక్తం చేశారు. శాలువతో అనంతరం టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు అష్ఫల్ హసన్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై ఉన్నటువంటి అభిమానంతో ఖమ్మం నియోజకవర్గంతో పాటుగా జిల్లాలో చేసిన అభివృద్ధిని...అష్ఫల్ హసన్ స్వహస్తలతో రాసిన అభినందన లేఖను ఫోటో ప్రేమ్ లో పొందుపర్చి అభినందన ఫోటో ప్రేమ్ ను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు అందజేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవో యూనియన్ జిల్లా అధ్యక్షులు అష్ఫల్ హసన్ మాట్లాడుతూ...మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిరంతర కృషివల ఁడని అన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూనే, ఉద్యోగ సంఘాలకు వెన్నంటి ఉంటూ తనదైన ముద్ర వేశారని తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా,సమస్యను మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే పరిష్కారం చూపుతూ అండగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వానికి,ఉద్యోగులకు పేగుబంధం పెనవేసుకుని ఉందనే విషయాన్ని పదే పదే చెప్పటమే కాకుండ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిరూపించారని కొనియాడారు. మంత్రిగాభవిష్యత్ లో కూడా మరింతగా ప్రజా ఆశీస్సులు పొంది మరెన్నో పదవులు చేపట్టాలని అష్ఫల్ హసన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర ఉపాధ్యక్షులు నందగిరి శ్రీను, రాష్ట్రకార్యదర్శి ప్రసాద్ రావు, మహిళా విభాగం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు శాబాసు జ్యోతి, స్వప్న, రఘునాథ పాలెం యూనిట్ అధ్యక్షురాలు శిరణ్మ యి, టౌన్ ప్రెసిడెంట్ నాగుల్ మీరా, భాగం పవన్, వై.శ్రీనివాసరావు, కత్తు ల రవి, శ్రీదేవి, నగేష్, సైదులు, బుద్ధా రామకృష్ణ, ఫిరంగి శ్రీను, హబీబ్, వెంకటేశ్వర్లు, వై.శ్రీనివాస్, ఏ.జ్యోతి, స్పందన, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

బాణోత్ మదన్ లాల్‌ను కలిసిన వైరా మండల బీఆర్ఎస్ ప్రజాప్రతి నిధులు నాయకులు

ఖమ్మం, సెప్టెంబర్ 8: (నేటినిజం ప్రతినిధి): వైరా నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ ను శుక్రవారం ఖమ్మంలో ఆయన నివాసము నందు వైరా మండలానికి చెందిన బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు కలిసినారు. ఈ సందర్భంగా భాణోత్ మదన్ లాల్ వారందరిని ఆప్యాయత మందలిస్తూ పలకరిస్తూ మనందరం బీఆంఎస్ కుటుంబం కలిసికట్టుగా ముందుకు పోదాం బిఆర్ఎస్ ని గెలిపిద్దాం కేసిఆర్ కి కానుక ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మండల పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, మద్దెల రవి, వైరా వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు ధనికుల వేణు, దరెల్లి పవిత్ర కుమారి, చల్లగుండ్ల నాగేశ్వర్రావు, ఇమ్మడ రామారావు, టీ. నాగేశ్వరరావు, అప్పం సురేష్, మేడురి రామారావు, సూర్యదేవర శ్రీధర్, ఏడుసూరు శ్రీనివాసరావు, దొంతేబోయిన వెంకటేశ్వర్లు, పెరుగు ప్రసాద్, గుజ్జర్లపూడి దేవరాజ్, నూకల వాసు, నాగార్జున్, తడికమల్ల నాగేశ్వరావు, దోంతబోయిన గోపి, నల్లబోలు వెంకటరెడ్డి, తదితరులు ఉన్నారు.



Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.